
## విద్యార్థులు ఆలోచనకు పదును పెట్టి బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కాచువార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి పిలుపునిచ్చారు.


తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 01 మార్చి 2025 | పేజీలు-20


# ఆశపడ్డారో ఖాళీ



### 'స్మార్ట్‌ఫోన్ గిఫ్ట్ ఆఫర్'.. కొత్త పంథాలో సైబర్ నేరాలు

### గిఫ్ట్‌గా స్మార్ట్‌ఫోన్ ఇస్తారు.. ఆన్ చేయగానే ఉన్నదంతా ఊడ్చేస్తారు

స్టాక్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్టుల పేరిట రూ.కోట్లు కొట్టేస్తున్న సైబర్ నేరగాళ్లు ఇప్పుడు కొత్త రూపంలో ప్రజల డబ్బు దండుకోవడానికి కొత్త పంథాను కనిపెట్టారు. స్మార్ట్‌ఫోన్లు బహుమతులుగా పంపించి ఖాతా మొత్తం ఖాళీ చేస్తుండటం కలకలం రేపుతోంది. ఈ నేరాన్ని స్మార్ట్‌ఫోన్ గిఫ్ట్ స్కామ్‌గా పిలుస్తున్నారు. ఇటీవలే బెంగళూరులో ఓ ఐటీ ఉద్యోగి రూ. 2. 8కోట్లు పోగొట్టుకున్నాడు. ఫోన్ చేసి బ్యాంకు ప్రతినిధినంటూ పరిచయం చేసుకున్నాడు. బహుమతి గెలుచుకున్నారంటూ ఆ ఉద్యోగికి స్మార్ట్‌ఫోన్ పంపించాడు. అందులో సిమ్ కార్డు వేసుకొని ఫోన్ కొన్ని గంటలు వాడాడో లేదో అతడి ఖాతాలోని డబ్బంతా వేర్వేలు ఖాతాలకు బదిలీ అయింది. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

సైబర్ నేరగాళ్లు బ్యాంకు ప్రతినిధులమంటూ కాల్ చేస్తారు. ఛార్జీలు లేకుండా రూ.లక్షల పరిమితితో క్రెడిట్ కార్డు మంజూరైందిని చెప్తారు. క్రెడిట్ కార్డు తీసుకుంటే బహుమతి కింద స్మార్ట్‌ఫోన్ ఇస్తున్నామని ఆశ పెడతారు. ఖాతాలో రిజిస్టర్ అయిన చిరునామాకు కొరియర్‌కు లేదా గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా ఫోన్ పంపిస్తారు. ముందుగానే ఇన్‌స్టాల్ చేసిన యాప్‌లతో : ఆ ఫోన్‌లో బాధితుడు సిమ్ కార్డు వేసి బ్యాంకింగ్ యాప్‌లు, గూగుల్‌పే, ఫోన్‌పే వంటిని యాక్టివేట్ చేసుకున్న కొద్ది వ్యవధిలోనే ఖాతాల్లోని డబ్బంతా నేరగాళ్లు బదిలీ చేసుకుంటారు. ఫోన్లో ముందుస్తుగానే ఇన్‌స్టాల్ చేసిన క్లోనింగ్ యాప్‌ల ద్వారా ఇదంతా జరుగుతుంది. ప్రతినెలా రూ.లక్షల్లో లావాదేవీలు జరిపే, భారీగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసుకునే ఐటీ, ఇతర ఉద్యోగులు, వ్యాపారులు, విశ్రాంత ఉద్యోగులే సైబర్ నేరగాళ్ల టార్గెట్. బ్యాంకులు బహుమతులు ఇవ్వవు. ఆన్‌లైన్ ద్వారా, ఫోన్‌లో సంప్రదించి బహుమతులు ఇస్తామంటే మోసమని వెంటనే గుర్తించాలి. జాతీయ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబరు 1930, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. ఇటీవల అమ్మాయిలనే లక్ష్యంగా చేసుకుని, వారికి వాట్సాప్ ద్వారా కాల్ చేసి బెదిరింపులకు దిగి వారి నుంచి డబ్బులు కాజేస్తున్నారు.

### నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

# నేడే శ్రీకారం

- రూ.6 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకం
- 2న వనపర్తిలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి వెల్లడి




# డిడియన్ - కృషి విజ్ఞాన కేంద్రం



**జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కృషి విజ్ఞాన కేంద్రం, డిగ్గి గ్రామం అవరణంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, అటారి జోన్ 10 వారి ఆధ్వర్యంలో పంటల రకాలు మరియు రైతుల హక్కుల పరిరక్షణ (పి.పి.వి. యఫ్.ఆర్.ఏ) న్యూ డిల్లీ వారి సహకారంతో "పంట రకాల మరియు రైతుల హక్కుల పరిరక్షణ పై తెలంగాణ లోని కృషి విజ్ఞాన కేంద్రాలకు శిక్షణ మరియు - మిగతా2లో

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. నేడే శ్రీకారం







ప్రపంచాన్ని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉఫాధి కల్పించేలా మార్చి 2వ తేదీన వనపర్తిలో రూ.6 వేల కోట్లతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని భట్టి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిస్తామని తెలిపారు. రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి : ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐల ఉన్నతీకరణ, నైపుణ్యమున్న మానవ వనరులు, నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా, చక్కటి శాంతి భద్రతలు, మంచి వాతావరణం కల్పించామని తెలిపారు. దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామన్నారు. ప్రాంతీయ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెట్టుబడులు మరింతగా వెల్లువెత్తుతాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇతర పథకాలకు రూ.52,000 కోట్లు వెచ్చించామని పేర్కొన్నారు. గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందన్నారు. మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఉద్దేశించిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ మహా నగరంలో మహిళలకు ఆర్థిక చేయూతనిస్తామని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమివ్వాలని సూచించారు. బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యాన్ని చేరలేదు : రాష్ట్రంలోని బ్యాంకులు, బ్రాంచీల వారీగా పనితీరును సమీక్షించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా రూ.21,000 కోట్ల రుణమాఫీ చేసినప్పటికీ, బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యాన్ని చేరలేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. తెలంగాణలో ఆహారశుద్ధికి అపార అవకాశాలున్నాయన్నారు. అయితే, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పథకం కింద 4,000 యూనిట్లలో 729 మాత్రమే మంజూరు చేశారన్నారు. మిర్చి, పసుపు, మొక్కజొన్న, అపరాలు, పండ్ల యూనిట్లను ఇతోధికంగా రుణాలిచ్చి ప్రోత్సహించాలన్నారు. ఆయిల్‌పామ్ సాగు రుణాలకు యూనియన్ బ్యాంకు మినహా ఇతర బ్యాంకులు ఏవీ ముందుకు రాలేదనన్నారు. పంటల రక్షణ కోసం సోలార్ కంచెల ఏర్పాటుకు బ్యాంకులు రుణాలివ్వాలని తుమ్మల కోరారు. సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎస్ఎల్‌బీసీ, నాబార్డు అధికారులు పాల్గొన్నారు.

## డిడియన్ - కృషి విజ్ఞాన కేంద్రం

-మొదటిపేజీ తరువాయి



అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు చెందిన వివిధ జిల్లాల నుండి 16 కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలతో పాటురైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మాజీ ఐ.సి.ఏ.ఆర్ డైరెక్టర్ జనరల్ %ు% ప్రస్తుత పి.పి.వి.యఫ్.ఆర్.ఏ చైర్మెన్ డా. త్రిలోచన మహాపాత్ర పాల్గోన్నారు. వీరితో పాటు పి.పి.వి.యఫ్.ఆర్.ఏ రిజిస్టర్ జనరల్ డా.దినేష్ అగర్వాల్, అటారి జోన్ 10 డైరెక్టర్ డా.షేక్ ఎన్. మీరా, డిడియస్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్ డా. రామాంజ నేయులు, డిడియస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.దివ్య, భారతీయ వరి పరిశోధన శాస్త్రవేత్త డా.అరవింద్ కుమార్, చిరు ధాన్యాల ప్రధాన శాస్త్రవేత్త డా.హరి ప్రసాద్, ప్రిన్సివల్ సైటిస్ట్ డా.వి.ఆర్ రెడ్డి, డిడియస్ కెవికె సీనియర్ సైటిస్ట్ %ు% హెడ్ డా. వరప్రసాద్ తో పాటు డిడియస్ మరియు కెవికె సిబ్బంది పాల్గోన్నారు.

ముందుగా కార్యక్రామానికి వచ్చిన అధిదులచే స్టాల్ను ప్రారంభించడం జరిగింది, వివిధ జిల్లాల నుండి వచ్చిన కెవికె శాస్త్రవేత్తలు ఏర్పాటు చేసిన స్టాల్ను సందర్శించడం జరిగింది.డా.రామాంజనే యులు మాట్లాడుతూ డిడియస్ మహిళలు 40 రకాల విత్తనాలను కాపాడుతున్నారు. 40 రకాల పంటలు పండిస్తున్నారు. జీవవైవిధ్య జాతరను నిర్వహించి విత్తనాల గొప్పతనాన్ని తెలియచేస్తున్నారు. మొక్కలు, జన్యూ వనరులు వాటి సహజ ఆవాసాలలో వాటిని పరిరక్షించాలి అన్నారు. డా. అరవింద్ కుమార్ మాట్లాడుతూ రైతులు వరి పంటకు సంబందించి ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను అన్నారు. డా.హరి ప్రసాద్ మాట్లాడుతూ 59 రకాల రిజిస్టర్డ్ చిరుధాన్యాలకు సంబందించి జహీరాబాద్, ఇతర ప్రాంతాల నుండి ఇకపై ఐ.ఐ.యం.ఆర్లో పరిక్షించి రిజిస్టర్ చేస్తాము అన్నారు.

డా. దినేష్ కుమార్ మాట్లాడుతు ఇక్కడ ఉన్న మాతృమూర్తులు అందరు చంద్రమ్మ, లక్ష్మమ్మ, అంజమ్మ, చాలా గొప్ప పనులు చేస్తున్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుతున్నారు. మహిళలు విత్తనాల బ్యాంక్ ను కాపాడడమే కాకుండా రేడియో, వీడియోగ్రఫిలో కూడా రానిస్తున్నారు. రైతుల హక్కులు కాపాడ డానికి మేము ఎల్లప్పుడు ముందుంటా ము అన్నారు. ఇప్పటి వరకు 19700 విత్తనాల రిజిస్ట్రేషన్లు వచ్చినాయి, అందులో 14 శాతం తెలంగాణ నుండి రావడం అనేది చాలా గర్వకారణం అన్నారు. తెలంగాణలోని జహీరాబాద్ ప్రాంతం నుండి విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. డా.షేక్ ఎన్.మీరా మాట్లాడుతూ "జహీరాబాద్ గడ్డ పాత పంటల అడ్డ అన్నారు" ఇన్ని రకాల పంటలు పండించి వాటిని రిజిస్ట్రేషన్ చేయకపోవడం దురదృష్ట కరం, శుక్రవారం శుభ దినం మనం కాపాడుకుంటు వస్తున్న పంట రకాలను రిజిస్ట్రేషన్ చేసుకునే అదృష్టం మన వచ్చింది. దానికి కోసం పి.పి.వి.యఫ్. ఆర్.ఏ శాస్త్రవేత్తల స్వయంగా ఇక్కడి వచ్చారు. సంప్రదాయ విత్తనాలను పరిరక్షించకపోతే మనం వ్యవసాయాన్ని కాపాడుకోలేకపోతాము రేపటి రోజు ప్రైవేట్ కంపెనిలు మన దగ్గరకి వచ్చి జన్యూ క్రమం తెలుసుకు అవకాశం ఉంది. కావున పి.పి.వి.యఫ్. ఆర్. ఏలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం చాలా ముఖ్యం, జీవవైవిధ్యానికి మారుపేరుగా ఉన్న భారత దేశం అందులో తెలంగాణాలో పి.పి.వి.యఫ్.ఆర్.ఏ అప్లికేషన్లు తీసుకోని రిజిస్టర్ చేయడం వల్ల కృషి విజ్ఞాన కేంద్రాలకు కూడా మంచి పేరు వస్తుంది. విత్తనాల రిజిస్ట్రేషన్ చేయడం వల్ల బయో పైరసిని అపవచ్చును. ట్రేసబిలిటీ, క్యూ ఆర్ కోడ్ ద్వారా సేంద్రీయ షేక్ ఎన్. మీరా మాట్లాడుతూ "జహీరాబాద్ గడ్డ పాత పంటల అడ్డ అన్నారు" ఇన్ని రకాల పంటలు పండించి వాటిని రిజిస్ట్రేషన్ చేయకపోవడం దురదృష్టకరం, ఈ రోజు శుభ దినం మనం కాపాడుకుంటు వస్తున్న పంట రకాలను రిజిస్ట్రేషన్ చేసుకునే అదృష్టం మన వచ్చింది. దానికి కోసం పి.పి.వి.యఫ్.ఆర్.ఎ శాస్త్రవేత్తల స్వయంగా ఇక్కడి వచ్చారు. సంప్రదాయ విత్తనాలను పరిరక్షించకపోతే మనం వ్యవసాయాన్ని కాపాడుకోలేకపోతాము రేపటి రోజు ప్రైవేట్ కంపెనిలు మన దగ్గరకి వచ్చి జన్యూ క్రమం తెలుసుకు అవకాశం ఉంది. కావున పి.పి. వి.యఫ్. ఆర్. ఏలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం చాలా ముఖ్యం. జీవవైవిధ్యానికి మారుపేరుగా ఉన్న భారత దేశం అందులోతెలంగాణలో పి.పి.వి.యఫ్.ఆర్.ఏ అప్లికేషన్లు తీసుకోని రిజిస్టర్ చేయడం వల్ల కృషి విజ్ఞాన కేంద్రాలకు కూడా మంచి పేరు వస్తుంది. విత్తనాల రిజిస్ట్రేషన్ చేయడం వల్ల బయో పైరసిని అపవచ్చును. ట్రేసబిలిటి, క్యూ ఆర్ కోడ్ ద్వారా సేంద్రీయ పంటలను కాపాడాలి దీనికి కోసం కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు సహాయసహకారాలు అందించాలి అన్నారు. డా. మహాపాత్ర మాట్లాడుతూ ఇక్కడికి రావడానికి అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞాతలు, మీరు కాపాడుతున్న పంటలు మీకు కృతజ్ఞాతలు, మహిళా రైతుల దగ్గర ఈ రోజు మాకు తెలియని చాలా విషయాలు నేర్చుకున్నాము. ఈ రోజు రాష్ట్రీయ విజ్ఞాన దివాస్ ను పురస్కరించుకోని ఈ విత్తనాల పరిరక్షణను చేస్తున్నాము. విజ్ఞానాన్ని పంచుకుంటున్నాము. మహిళలు విత్తనాలును పరిరక్షణ చేస్తున్నారు. 40 సంవత్సరాల నుండి డిడియస్ చేస్తున్న ఈ గొప్ప కార్యాలకు నేను చాలా గర్వపడుతున్నాను. 2 నెలల్లో డిడియస్ కెవికెను పిలిచి మేము అవార్డుతో సత్కరించబోతున్నాము. కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులు చేస్తున్న పనులకు గుర్తింపు వచ్చేలా వారు పరిరక్షిస్తున్నా పంటలను రిజిస్టర్ చేసుకునేందుకు సహకరించాలి అన్నారు. ఇక్కడ ప్రతి ఒక్క మహిళ ఒక విత్తన బ్యాంక్ అని కొనియాడారు. భూమిని మన పేరు మీదా ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోబడు తుందో. అదే విధంగా విత్తనాలు, పంట, చెట్టు మీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకో వాలి అన్నారు. కెవికెలు మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి శిబిరాలు నిర్వహించి వారికి రెగ్యులర్ హెల్త్ మానిటర్ చేయాలి అన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ జిల్లాల నుండి రైతులు తీసుకువచ్చిన 100 రకాల విత్తనాలను రిజిస్ట్రేషన్ కోసం సిద్ధం చేయడం జరిగింద.

# విద్యార్థులు ఆలోచనకు పదును పెట్టి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి





**- చిన్నతనం నుంచి విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెడితేనే అద్భుతాలు సాధ్యమవుతాయని: బలరాం రెడ్డి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కాచువార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మ కుంట కాలనీలో గల అభ్యాస ది స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో సైన్స్‌డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ బలరాంరెడ్డి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారు చేసిన ప్రదర్శనలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పై ఆసక్తి పెంచుకోవడం వల్ల అనేక అద్భుతాలు సాధిస్తారని అందుకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం పూర్తి స్థాయిలో ఉండాలని చిన్నతనంలోనే విద్యార్థుల మేధస్సును చూస్తుంటే రాబోయే రోజుల్లో అభ్యాస పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్ లో అద్భుతాలు సృష్టిస్తారని కాచువార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి పేర్కొన్నారు. అభ్యాస పాఠశాలలో నిర్వహించినటువంటి సైన్స్ ఫెయిర్‌ను వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థిని విద్యార్థులు సందర్శించి విద్యార్థులు రూపొందించినటు వంటి నమూనాలను పరిశీలించి వాటిని ఎలా తయారు చేయాలో అవి ఎలా పని చేస్తాయని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, తిరుపతి రెడ్డి, జయానందరెడ్డి, పాఠశాల నిర్వాహకులు కర్నె స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అరుణ, జావిద్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీల్, నవిత, శిరీష ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి శాస్త్ర వేత్తలుగా ఎదగాలి








**- దయానంద విద్యార్థులు సైన్స్ లో జాతీయస్థాయిలో అద్భుతాలు సృష్టిస్తారు**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ రావు అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని దయానంద విద్యా మందిర్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ట్రస్మా అధ్యక్షులు కర్నె స్వామి, ట్రస్మా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డితో కలిసి ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ రావు ప్రారంభిం చడం జరిగింది. అనంతరం వారు విద్యార్థులు తమ మేధస్సుతో రూపొందించినటు వంటి నమూనాలను పరిశీలించి వాటి పనితీరుతో పాటు వాటిని రూపొందించే విధానాన్ని విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై నమూనాలు తయారు చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. దయానంద విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆవిష్కరణకు రూపం దాల్చే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని సూచించారు. ఈ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు జాతీయ సైన్స్ ఫెయిర్‌లలో అద్భుతాలు సృష్టించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలతోనే సమాజం అతి వేగంగా అభివృద్ధి సాధిస్తుందని, అన్ని రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆలోచనా విధానం కూడా మారాలని సూచించారు. ఈ దశ నుండే విద్యార్థులలో సైన్స్ పై పూర్తి అవగాహనతో రాబోయే రోజుల్లో ఈ ప్రాంతా విద్యార్థిని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు రూపొందించినటువంటి నమూనాలను వాటి యొక్క పనితీరును విద్యార్థులు వివరించే విధానాన్ని చూస్తుంటే దయానంద విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు సైన్స్ లో అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ రావు, ట్రస్మా అధ్యక్షులు కర్నె స్వామి, ట్రస్మా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, ట్రస్మా నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కర్నె లక్ష్మీస్వామి, వైస్ ప్రిన్సిపల్ కునాల్, ఉపాధ్యాయులు శ్రీలత, శిల్ప, నాగవేణి, సంధ్య, అంజలి, భువనేశ్వరి, భీమేశ్, మధుసూదన్ రెడ్డి, అరుణ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర కలశం రూ, ఒక లక్ష అయిదు వేల రూపాయలకు కైవాసం చేసుకున్న ఆర్తి మేడం

**బషీరాబాద్ ఫిబ్రవరి 28ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలంలో జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల నాలుగు రోజులుగా సుమారుగా 200 అభిషేక పూజలు చేసినటువంటి కలశం వేలంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నువ్వాదనేను అన్నట్టు పోటీలో రికార్డు స్థాయిలో బషీరాబాద్ ఆర్తి మేడం ఒక లక్ష అయిదు వేలు రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పూజారులచే పూజా కార్యక్రమం చేయించి వారికి కలశం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్





**పరిగి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని ఖాన్ కాలనీలో శుక్రవారం నూతన ఎన్‌ఎఫ్ వెల్నెస్ సెంటర్ ను పరిగి పురపాలక మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని ప్రస్తుత జీవనశైలిలో అనేక మార్పులు వచ్చాయని కలుషిత ఆహారంతో మనిషులు తీవ్ర అనారోగ్య బారిన పడుతున్నారని వారికి సరైన పోషక విలువలతో కూడిన ఆహారముతో పాటు వ్యాయామ నియమాలను దైనందిన జీవితంలో తప్పకుండ పాటించుటకు ఇటువంటి వెల్నెస్ సెంటర్ చాల ఉపయోగకరని అన్నారు. అనంతరం ఎన్ ఎఫ్ వెల్నెస్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మీర్ తహర్ అలి, రవీంద్ర నిర్వాహకులు నుస్రత్ ఫాతిమా, హైమద్ హుస్సేన్, సునీత, రమేష్ అబ్దుల్ బషీర్, సాదఖ్ భాయ్, సయ్యద్ చాంద్, ఆయా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 9,10,11 తేదీలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



పరిగి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):

పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను మార్చి 9,10,11 మూడు రోజులు నిర్వహించుటకు తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి

-గ్రామంలో విషాదఛాయలు

-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పలువురు నేతలు

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి



తాండూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:

తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలో జీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. శుక్రవారం రోజు తండ్రి అనారోగ్యానికి గురయ్యాడని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు కుమారుడు తన స్కూటీపై తాండూరు కు వెళ్లి తిరుగు ప్రయాణంలో గ్రామానికి వెళుతుండగా బైపాస్ రోడ్డులో వేగంగా వస్తున్న లారీ నంబర్ టిఎస్ 34టీబి 0118 నెంబర్ గల లారీ ఢీకొట్టడంతో స్కూటీపై వెళుతున్న కుమారుడు నర్సింలు అక్కడికక్కడే మృతి మృతిచెందగా తండ్రి గోపయ్య తీవ్ర గాయాలుకావడంతో తాండూర్ పట్టణంలోని వినాయక మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కరణ్ కోటి ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంగోల్ గ్రామానికి చెందిన గౌండ్ల గోపయ్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆయన కుమారుడు గౌండ్ల నర్సింలు తో కలిసి తాండూరు పట్టణంలో నీవు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని తిరుగు ప్రయాణంలో గ్రామానికి వెళుచుండగా బైపాస్ రోడ్డులో దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ నెంబర్ టిఎస్ 34టీబి0118డీ కొట్టడంతో స్కూటీ నడుపు తున్న గౌండ్ల నర్సింలు అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయల పాలైన గౌండ్ల గోపయ్య చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు.

# అనాధ పిల్లలను ఆదుకున్న ఆర్ఎంపీ డాక్టర్ బృందం






- ఇద్దరు తల్లిదండ్రులు చనిపోవడంతో అనాధలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు
- ఈ ముగ్గురు చిన్నారులు ప్రభుత్వం సహాయం అందించాలని ఎదురుచూస్తున్నారు

గద్వాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి28:

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు లో అనాధలుగా మిగిలిన చిన్నారులను తెలుసుకున్న ఆర్ఎంపీ డాక్టర్ వీరేష్ మరియు వారి బృందం కలిసి 24,500 రూపాయలు చిన్నారులకు అందజేశారు. చిన్నారుల గ్రామస్తులను ఇలా తల్లిదండ్రి ఎలా చని పోయారో తెలుసుకున్న ఆర్ఎంపీ డాక్టర్స్ బృందం, రెండు నెలలు లోపు భార్యాభర్తలు అనారోగ్యంతో మృతి అనాధాలుగా మారిన చిన్నారులు, గ్రామస్థుల కథనం ప్రకారం కుమ్మరి వీరేశ్, భారతి కుండలు చేస్తూ జీవనం గడిపేవారు భారతి జనవరి 16న అనారోగ్యంతో మృతి చెందింది. భార్యలేని లోటు ఆర్థిక ఇబ్బందులతో వీరేశ్ గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రు మృతి చెందడంతో వారుకున్న ముగ్గురు చిన్నారులుఅనాధలయ్యారు ఆముగ్గురు ఇంకా మేము సాధ్యమై నంత వరకు సహాయం చేస్తామని ఆర్ఎంపి బృందం తెలపడం జరిగింది. మరియు చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు స్థానిక ప్రజా ప్రతినిధులను అఖిలపక్ష నాయకులను వేడుకుంటున్నారు. సహాయం అందించిన వారు ఆర్ఎంపీ డాక్టర్ వీరేష్ మరియు వారి బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలి

- నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో అకాడమిక్ ఫెయిర్-2025 విజయవంతం
- జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు



వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):

జిల్లా కేంద్రంలోని నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో అకాడమిక్ ఫెయిర్-2025 ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో ప్రయోగాత్మక అంశాలను రూపొందించి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు వివరించారు. విద్యార్థుల రీసెర్చ్ మైండ్, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రదర్శించే ఈ ఫెయిర్ అందరి దృష్టిని ఆకర్షించింది.

**విద్యార్థుల విజ్ఞానానికి పునాది - శ్రీనివాసులు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో విజ్ఞానానికి పునాది వేస్తాయన్నారు. ప్రాక్టికల్ నాలెడ్జ్ ద్వారా పిల్లలు సైన్స్‌ను గమనించి, అర్థం చేసుకోవడమే కాకుండా, తమ సృజనా త్మకతను ప్రదర్శించే అవకాశం పొందుతారని ఆయన పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని సూచించారు.

**సృజనాత్మకతకు వేదిక - గోపాల్ రెడ్డి**

నారాయణ స్కూల్స్ జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారనీ, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, గణితం, సాంఘిక శాస్త్రం వంటి అన్ని రంగాల్లోనూ వారి నైపుణ్యాన్ని చూపిస్తున్నారని పేర్కొన్నారు. విజ్ఞానపరంగా ఇలాంటి ప్రయోగాలు చేయడం ద్వారా వారి సృజనాత్మకత మరింత పెరుగుతుందని అన్నారు.

**పరిశోధనాత్మక ఆలోచనలకు మద్దతు - వెంకట రమణ రెడ్డి**

డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఈ ఫెయిర్ ద్వారా విద్యార్థుల పరిశోధనా ఆలోచనలకు సహకారం అందించామన్నారు. సైన్స్, మేథమేటిక్స్, టెక్నాలజీ రంగాల్లో వారు మరింత చొరవ చూపేలా ప్రోత్సహించామని భవిష్యత్తులో మరింత శ్రద్ధ వహించి, పిల్లలు ప్రపంచ స్థాయి ప్రతిభను ప్రదర్శించేలా మార్గదర్శనం అందిస్తామని తెలిపారు.

**శాస్త్రవేత్తలుగా ఎదగాలి - వెంకట్ రెడ్డి**

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రయోగాత్మక అధ్యయనం ద్వారా విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందనీ అన్నారు. పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆచరణాత్మకంగా ప్రయోగాలు చేస్తేనే నిజమైన విజ్ఞానం సాధ్యమవుతుందనీ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయిలోనే శాస్త్రవేత్తల్ని తయారు చేయగలవని అభిప్రాయపడ్డారు.

**విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు**

ఈ ఫెయిర్‌లో విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు, మేథమెటిక్స్ మోడల్స్, సోలార్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ టెక్నాలజీస్, రోబోటిక్స్ వంటి అంశాలను ప్రదర్శించారు. వర్షపు నీటి సంరక్షణ, ప్రాక్టికల్ ఎలక్ట్రిసిటీ, సముద్రజలాన్ని తాగునీటిగా మార్చే పద్ధతులు, వ్యర్థ పదార్థాలను ఉపయోగించి కొత్త ఉత్పత్తులను తయారు చేయడం వంటి ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

**తల్లిదండ్రుల ప్రశంసలు**

ఫెయిర్ సందర్శించిన తల్లిదండ్రులు, "ఇలాంటి విద్యా కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు చాలా ఉపయోగకరమైనవి. పుస్తకాలకే పరిమితం కాకుండా, నిజమైన ప్రాయోగిక విజ్ఞానాన్ని అలవరచుకోవడం ఎంతో అవసరం" అని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్-డి టీం సభ్యులు అనిల్, స్వాతి, సంగీత, ప్రిన్సిపల్ రామ్మూర్తి, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. ఫెయిర్ విజయవంతంగా ముగియడానికి టీచర్లు ముఖ్య భూమిక పోషించారు.

# జీవన్గి కుస్తీ-పోటీలో ఫైనల్లో మొదటి బహుమతి గెలుపొందిన కర్ణాటక వాసి సిద్దు





**– రెండో బహుమతి సంతోష్ పాటిల్ మహారాష్ట్ర**

**– బహుమతులు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**

**– తహశీల్దార్ ఎస్ఐ**

**బషీరాబాద్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న జీవన్గి గ్రామంలో వెలిసిన అతి పూర్వకమైన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా 39 సంవత్సరాల నుండి ఒక ఆనవాయితీగా వస్తున్న అవే ఈ కుస్తీ పోటీలు శుక్రవారం రోజు కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం దగ్గర ఇసుక దిమ్మెలలో కుస్తీ పోటీలు ప్రారంభమైంది ఇక్కడ చిన్నపిల్లల నుండి సుమారుగా పది సంవత్సరాల వారు పూజ టెంకాయ నుంచి ప్రారంభమై, ఇక నగదు 50 రూపాయల నుండి కుస్తుల అమౌంట్ పెరుక్కుంటూ పోతుంది, ఫైనల్ కి వచ్చేవరకు 3000 రూపాయల వరకు ఉంటాయి, పక్క రాష్ట్రం నుండి కర్ణాటక, మహారాష్ట్ర గుల్బర్గా, బీదర్, వంటి జిల్లాల నుండి సుమారుగా 250 మంది యువకులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి వచ్చారు, వికారాబాద్ జిల్లా నుండి, మరియు తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి కరణ్ కోట్, బషీరాబాద్, దామర్ చెడ్, గంగ్వార్, క్యాద్గిర, మైల్వార్, బషీరాబాద్, చంద్రవంచ, మంతటి, రెడ్డి ఘనపూర్, కొర్విచెడ్, మండలంలో పలు గ్రామాల నుంచి భారీగా యువకులు 200 పైగా కుస్తీ పోటీలో పాల్గొనడం జరిగింది, కుస్తీ పోటీలో ఫైనల్ గెలుపొందిన వారికి ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాసిల్దార్ వెంకటేష్, ఎస్సై శంకర్, ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో ఫైనల్ కుస్తీ పోటీలో మొదటి బహుమతి గెలుపొందిన సిద్దు గుల్బర్గా ఐదు తులాల వెండి కడియం, రెండో బహుమతి సంతోష్ పాటిల్ మహారాష్ట్ర ఐదు తులాల వెండి మరియు సాల్వ పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ప్రజలందరికీ, ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి బషీరాబాద్ ఎస్ ఐ పి శంకర్ ఆధ్వర్యంలో లోక్య నాయక్, రాఘవులు, రెడ్డినాయక్,పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

**జాతర ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన ఆలయ కమిటీ**

జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి నాలుగు రోజుల ఉత్సవాలకు సహకరించిన పూజారులకు, అగ్నిగుండంకు సహకరించిన పెద్దలకు, పల్లకి సేవ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు యువకులకు, రథోత్సవం డెకరేషన్ కి సహకరించిన యువకులకు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాకు,బషీరాబాద్ మండల్ పోలీస్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందికి, గుడికి లైటింగ్స్ మైక్ సెట్ సహకరించిన వారికి, ఇతర శాఖల వారికి ఇట్టి జాతర ఉత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలు, యువకులకు, కుస్తీ పోటీలకు సహాయ సహకారాలు అందించిన వారికి ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు భోజనాలు వడ్డించిన వారికి, మరియు శివరాత్రి జాతర ఉత్సవాల విరాళాలు దాతలుగా ఇచ్చిన వారికి, బాజా భజన్ త్రి డపులు,మహాశివరాత్రి జాతర ఉత్సవాలు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గతం కంటే మెరుగైన నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందిస్తున్నాం

**– విద్యుత్ శాఖ ఎస్ఈ లీలావతి**

**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**



గతంలో కంటే మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్తు జిల్లా రైతులకు అందిస్తున్నామని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ లీలావతి తెలిపారు. శుక్రవారం ధారూర్ మండలం కేరేల్లీ గ్రామంలో కరెంట్ సమస్యల పై క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులతో ముచ్చటించారు. ఇందులో భాగంగా సమస్యను వ్యక్తం చేసిన రైతుతో పాటు అనేక మంది రైతులతో మాట్లాడారు. రైతులు మాట్లాడుతూ తమ గ్రామంలో కానీ పంటపొలాల్లో కానీ ఎటువంటి విద్యుత్ సమస్యలు లేవని డిపార్ట్మెంట్ వారు ఇటీవల కాలంలో తీసుకున్న అనేక పునరుద్ధరణ చర్యల వల్ల విద్యుత్ అంతరాయాలు కూడా పూర్తిగా తగ్గటం వలన ఎక్కడ కూడా పంట పొలాలు ఎండిపోకుండా కాపాడుకోగాలిగామని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మునుపటి కంటే ఇప్పుడు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతున్న కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా బాధిత రైతు పొలంలో ఏర్పడిన సమస్య బావిలో నీరు తక్కువగా ఉండటమే కాకుండా అదే నీటిని పలువురు రైతులు ఉపయోగించుకోవటం వల్ల ఉత్పన్న మైన సమస్యే కానీ విద్యుత్ లో ఓల్టేజ్ తోపాటు అంతరాయం వల్ల ఏర్పడింది కాదని తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నాణ్యమైన, నిరంతరాయంగా విద్యుత్ ను అందించడానికి అనేక ఇంటర్మీడియట్ పోల్స్, ఆన్ ఆఫ్ స్విచ్లు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్న విషయాన్ని ఎస్ఇ రైతులతో గుర్తు చేసుకున్నారు. అదే విధంగా విద్యుత్ వినియోగ దారులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చి మరింత మెరుగైన సేవలు అందించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వికారాబాద్ డిఇ సంజీవులు, ఎడిఇ, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, విద్యుత్ సిబ్బంది తో పాటు రైతులు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బేగర్ శ్రీనివాస్, బాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, జలంధర్ రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన ల్యాండ్ పరిశీలించిన ఎమ్మార్వో

**యాలాల్ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి**

యాలాల మండల పరిధిలోని తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందన్న విషయం పై ఎమ్మార్వో అంజయ్య, ఆర్ఐ శివ చరణ్ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ అసైన్మెంట్ ల్యాండ్గా ఉన్న ఈ స్థలం 64 సర్వేనెంబర్లో ఉందన్నారు. కేలో ఇండియా మినీ స్టేడియం కొరకు ఈ భూమిని ఆధీనంలోకి తీసుకోవడం కోసం జిల్లా కలెక్టర్ గతంలో ఆదేశాది ఇవ్వడం జరిగిందన్నారు.



## శాస్త్రీయ విజ్ఞానం పెంచుకోవాలి



**బొంరాస్ పెట్ ఫిబ్రవరి 28:**

జాతీయ శాస్త్రీయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ హెచ్ఎం రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, సైన్స్ తో దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని తెలిపారు.విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలకించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఇంత మంచి ప్రయోగాలు చేయడం సంతోషకరమని వీరిని ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పలు మోడల్స్ ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు సర్దార్, కిషన్, ప్రశాంత్, జ్యోతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో బిందు సేద్యాన్ని పరిశీలించిన జిల్లా ఉద్యనవవ అధికారి

**జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**



నియోజకవర్గము, జహీరాబాద్ మరియు మొగుడంపల్లి మండలం లో బిందు సేద్యంతో పంటల సాగుకు పరిశీలించిన సంగారెడ్డి జిల్లా ఉద్యనవవ అధికారి సోమేశ్వర రావు. తెలంగాణ ఉద్యానవన శాఖ పథకం ద్వారా రైతులకు రాయితీలపై అందజేసిన బిందు సేద్య పరికరాల వినియోగాన్నీ ప్రత్యేకంగా క్షేత్ర స్థాయిలోపర్యటించి తనిఖీ చేశారు.మండలంలోని మల్చేల్మా, మొగుడంపల్లి, చిన్న హైదరాబాద్ గ్రామాలలో ఆయన వ్యవసాయ భూములను సందర్శించి సూక్ష్మ సేద్య పరికరాలతో సాగులో ఉన్న పంట పొలాలను అమర్చిన పరికరాలను పరిశీలించినారు. బిందు సేద్యాన్ని అమలు చేస్తున్న రైతులను ఉద్దేశించి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధానం ద్వారా నీటినిపొదుపు చేసుకో వడంతో పాటు అధిక దిగుబడి సాధించ వచ్చని వివరించారు. క్షేత్ర పర్యటనలో జైన్ డ్రిప్ డి సి ఓ విజయకుమార్, నేటఫీమ్ డిసిఓ పాండు,గొల్ల రాజరమేష్, స్వామి రైతులు అంజన్న, శ్రీనివాస్లు పాల్గొన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## క్రీడలు మానషిక ఉల్లాసానికి దోహద పడతాయి

**జహీరాబాద్,ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**



నియోజకవర్గము స్థానిక వశిష్ఠ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులు శారీరికంగా దృఢంగా, మానషికంగా ఎదగడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అని వశిష్ఠ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి అన్నారు. కళాశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం ఔట్ డోర్ గేమ్ లు అనై కబడి, కోకో, క్రికెట్ వీటితో పాటు ఇండోర్ గేమ్స్ అయిన క్యారమ్స్, చెస్ లు, క్విజ్ పోటీలు నిర్వయించి ప్రతి విజేత టీమ్ కి విన్నర్ ప్రైజ్ లు మరియు రన్నర్ టీమ్లకు కూడా కప్లు పథకాలు ఇచ్చి విద్యార్థులకు ప్రోత్సాహి స్తారు. చదువుతో పాటు చక్కని క్రమశిక్షణతో విద్యార్థులు ఎదగాలని అధ్యాపక బృందం కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మారుతి రావు పాటిల్, డైరెక్టర్లు అమర్నాథ్, సంజీవ్ రావ్, శశి కాంత్, శంకర్ రావు, సంగన్న, శ్రీనివాస్, తదితరులున్నారు పాల్గొన్నారు.

## కరాటే ప్రాధాన్యత ఇస్తున్న విద్యార్థులు

జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం మండల కేంద్రమైన ప్రభుత్వ మాడల్ స్కూల్ పాఠశాల లో ప్రభుత్వ ఆదేశాల మేరకు కరాటే క్లాసులు నిర్వహిస్తున్న సిద్దు, మాస్టర్ బ్లాక్ బెల్ట్ తార్డన్. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ. కరాటే క్లాసులు ప్రభుత్వ వేతనంతోనే మూడు నెలల పాటు విద్యార్థులకు కరాటే శిక్షణ ఇవ్వనున్నట్లు కొనియాడారు. విద్యార్థుల కు విద్య, క్రీడలతో పాటు కరాటే తప్పనిసరి అన్నారు. కరాటే తో ప్రయోజనాలు తనను తాను రక్షించుకోవడమే కాకుండా ఇతరుల మధ్య ఘర్షణ చోటు చేసుకునే సమయంలో, ఎదుటి వ్యక్తులు ఆపదలో ఉన్నప్పుడు మనం కరాటే విద్య నేర్చుకుని ఉంటే ఎదుటి వ్యక్తులను సైతం కాపాడవచ్చు అని అన్నారు. రక్షణ లేని సమయం లో పోలీసులకు సందేశం వెళ్లిన పోలీసులు రావడానికి సమయం పట్టిన తనను తాను కాపాడుకోవడానికి ఇతరులను కాపాడానికైనా నేటి సమాజంలో రేపటి భవిష్యత్తుకు ప్రతి ఒక్క విద్యార్థికి కరాటే చాలా ముఖ్యమని అన్నారు.

## ఘనంగా శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )



స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారు లకు సైన్స్ సెమినార్ తరగతులను నిర్వహించడం ప్రతి విద్యార్థి సెమినార్లో పాల్గొని వివిధ సైన్స్ పరికరాలపై సైన్స్ విషయాల పై చక్కగా వివరించడం జరిగింది. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో ఉన్న సైన్స్ ఉపాధ్యాయులకు పాఠశాల యాజ మాన్యం సన్మానించడం జరిగింది. ప్రిన్సిపాల్ ఎం వెంకటయ్య మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం సివి రామన్ అను శాస్త్రవేత్త కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గాను జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందుకు గాను విద్యార్థులు సైన్స్ పట్ల శ్రద్ధ వహించి మన జీవిత భాగంలో సైన్స్ అనేది చాలా ప్రాముఖ్య మైందని తెలియజేశారు. తదుపరి సెమినార్ తరగతులు నిర్వ హించిన విద్యార్థులకు విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందిం చడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యా యులు నాగలక్ష్మి శివ శంకర్, సువర్ణ, లక్ష్మి, రజిని, అనిత, సంగీత, మధు, మరియు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## నంది వాహనం పై ఆదిదంపతులు వైభవంగా స్వామివారి ఊరేగింపు





- దర్శనానికి 2 గంటల సమయం
- రెండు లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు అంచనా
- ప్రశాంతంగా కొనసాగుతున్న ఉత్సవాలు
- నేడు కేతకీ స్వామివారి కల్యాణోత్సవం
- అష్ట తీర్థాల నిలయం, దక్షిణ కాశీగా

ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర దేవా లయంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగు తున్నాయి. బుధవారం అర్ధరాత్రి లింగో ద్భవ సమయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహ రుద్రాభి షేకం, భస్మార్చన, మహ మంగ ళహారతి నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. గురువారం ఉదయం అమ్మవారికి విశేష కుంకు మార్చన, యాగశాలలో రుద్ర స్వాకార హెూమం, శాంతి హెూమం అర్చకుల వేద మంత్రాలు, భక్తుల హరహర మహాదేవ శంకర అనే ప్రతిధ్వనుల మధ్య హెూమ పూర్ణాహుతి జరిగింది. సాయంత్రం 5:30 లకు ఆది దంపతులైన పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారు నంది వాహనం పై అభయమిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి అమ్మవార్లకు విశేష పూజలు అనంతరం స్వామివారి నంది వాహన సేవ ను ప్రారంభించారు. కోలాటాలు, భజనలు, మంగళవాయి ద్యాల, పు రంతులు వేసిన దండకాల మధ్య స్వామివారి ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఝరాసంగం మాడవీధుల్లో ఊరేగిన స్వామి వారి భక్తులకు అభయ మిస్తూ దర్శన మిచ్చారు. ఆది దంపతుల నంది వాహన సేవ నయనా నందభరి తంగా సాగింది. 11వరకు గంటలకు నంది వాహన సేవ మంగళహారతి తో ముగిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా దేవాదాయ ధర్మా దాయశాఖ (సిఎఫ్ఎ) ఉత్సవ నిర్వహణ ప్రత్యేక అధికారి సులోచన, జిల్లా అధికారులు రంగారావు, సారా శ్రీనివాస్, ఈవో శివ రుద్రప్ప, ఝురా సంగం ఎస్సై సరేష్ పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగు తున్నాయి.

### కేతకీ లో పీఠాధిపతి, కర్ణాటక ఎస్పీ పూజలు

కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఉదయం బర్దిపూర్ క్షేత్ర పీఠాధిపతి 1008 మహామం డలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి, కర్ణాటక, కలబురిగి జిల్లా ఎస్పీ శ్రీనివాసులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వారికి ఆలయ నిర్వహణ అధికారి తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. అదే విధంగా స్థానిక జహీరాబాద్, ఝరాసంగం ప్రాంతీయ పార్టీ నాయకులు స్వామివారి దర్శించు కున్నారు.

## అంకిత భావంతో సేవలందించిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి

- పదవి విరమణ సర్వసాధారణం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )



జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏపీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం నాడు పదవి విరమణ పొందారు. జిల్లా కలెక్టర్ కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకిత భావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు , ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణంలో ఏపీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు. రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. డిపి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ కిషోర్‌బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు. 29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర్ స్వామి ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ సీ డి సీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్

జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం మండల కేంద్రంలో అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన శివపార్వతి కళ్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ ఉమాకాంత్ పాటిల్ మాజీ సీడీసీ చైర్మన్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాశివరాత్రి భక్తి, విశ్వాసం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తులంద రికీ శివుని ఆశీర్వాదాలు కలగాలని కోరారు. అనంతరం ఆలయ ఈఓ శ్రీ ఉమాకాంత్ పాటిల్ ని ఘనంగా సన్మానించారు.

# కార్మికులను తొలగించిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**- సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్**

కంగ్టి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)

కంగ్టి మండల పరిధిలోని భీమ్రా గ్రామంలో పది సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను గ్రామ కార్యదర్శి సంజీవ్ తొలగించడంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడిఓ సత్తయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ భీమ్రా గ్రామంలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి కొత్తవారిని నియమించడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.తొలగించే ముందు గ్రామ పంచాయతీలో గ్రామ సభ పెట్టి తీర్మానం చేయాలి కానీ తీర్మానం చేయకుండా తనకు నచ్చిన వారికి తీసుకోవడం తీసివేయడం చేస్తున్నారు. కార్యదర్శి వీధుల్లోకి సక్రమంగా రావడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తొలగించిన వారి పేర్లను మళ్లీ



రికార్డులో ఎక్కించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు సతీష్, శివరాజ్, కార్మికులు మాధవ, గంగారం, నరసమ్మ, విద్యవతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం సల్లంగా చూడమ్మ వన దుర్గమ్మా







**- మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**
**- మూడవ రోజు కిక్కిరిసిన ఏడుపాయల**
**- అమ్మా చల్లగా చూడు... మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**
**- బోనమెత్తిన జోగిని శ్యామల**
**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

మెదక్ ప్రతినిధి. ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి ):

దుర్గమ్మ మమ్మల్ని సల్లంగా చూడమ్మా అంటూ భక్తులు వనదుర్గమాతను వేడుకున్నారు. ఏడుపా యల జాతరలో మూడవ రోజైన శుక్రవారం కూడా భక్తులు దర్శనం కోసం ఉదయం నుంచి అధిక సం ఖ్యలో తరలిరావడంతో భక్తజనంతో దారులన్ని నిండు కున్నాయి. మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవ స్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉదయం సుమారు 10 గంటల నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. జాతరలో తొలి రెండు రోజులు రద్దీ ఎక్కువగా ఉంటుందన్న భావించిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాల వారు మూడవ రోజు ఏడుపాయలకు వచ్చారు. నది పాయలలో చెక్ డ్యాంలలో జల్లు స్నానపు ఘట్టాల వద్ద స్నానాలు చేసి అమ్మవారిని దర్శించు కున్నారు. పలువురు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. శివరాత్రికి ముందే కుటుంబ సమేతంగా ఏడు పాయలకు వచ్చిన వారందరు ఆదివారం తిరుగు ప్రయాణ మయ్యారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తన అనుచర పార్టీ శ్రేణులతో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సమాచార శాఖ, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏడుపాయల జాతరలో బుధవారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జామున నిర్వహించిన సాంస్కృతిక కా ర్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. కళాకారుల డప్పుచప్పుళ్లు, గజ్జల సవ్వడులు గేయాలతో ఏడు పాయల కొండలు మారుమ్రోగాయి. జోగిని శ్యామల నెత్తిన బోనం పెట్టుకొని చేసిన నృత్యం భక్తులందరిని ఆకట్టుకుంది. ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో చెప్పిన కథ. జానపద నృత్యాలు అలరించిన పాటాలు ఆలోచింపజేశాయి. అధికారులు కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు. సమాచార శాఖ పౌరసంబంధాల శాఖ జిల్లా అధికారి కే రామచంద్ర రాజు , అసిస్టెంట్ పిఆర్వో బాబురావు,సిబ్బంది సత్యనారాయణ, కృష్ణయ్య, ప్రసాద్ సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవే క్షించారు.

వైభవంగా రథోత్సవం

జాతర చివరి ఘట్టమైన రథోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా సాగింది. ఆర్టీవో రమాదేవి , డిఎస్పీ ప్రసన్న కుమార్ , ఈవో చంద్రశేఖర్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం నుంచి దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని భక్తులు ఊరేగింపుగా రథం వద్దకు తీసుకెళ్లి ప్రతిష్టించారు. రథం ముందు నాగ్సాన్పల్లికి చెందిన 18 కులాల వారు పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం దుర్గామాతకు జై అంటూ వేలాది మంది భక్తులు రథాన్ని ముందుకు లాగారు. స్థానిక తహశీల్దార్,తాజా మాజీ ఏడుపాయల చైర్మన్ భాలా గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి,సర్పంచ్, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట్ చక్రిధర్ గౌడ్‌కు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్

**- చేసిన డా.కోట ధన్ రాజ్ గౌడ్ సామాజిక వేత్త**

జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )



ఇటీవల ఫోన్ టాపింగ్ కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే తన ఫోన్ ట్యాప్ చేశారని మాజీమంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పైన పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు వేసినటువంటి చక్రిధర్ గౌడ్‌కి రాష్ట్ర ప్రభుత్వం కట్టు దిట్టమైన భద్రత కల్పించాలని డా.కోట ధన్ రాజ్ గౌడ్ సామాజిక వేత్త బీసీ ఉద్యమ నేత జహీరాబాద్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ రాజలేని పోరాటం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ రాజలేని పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అందె అశోక్ లు తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు థంబ్ సిస్టం రద్దు చేయాలని, నూతన లేబర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, సహజ మరణం 5 లక్షలు, ఆక్సిడెంట్ 10 లక్షలు, 55 సంవత్స రాలు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్, డెలివరీ 50 వేలు, మ్యారేజ్ 1 లక్ష, అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూంలు, అడ్డాల వద్ద విశ్రాంతి గదులు, మౌలిక వసతులు కల్పించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పాత లేబర్ కార్డులను రెన్యూవల్ చేయాలని, రేషన్ కార్డునే ఫ్యామిలీ మెంబర్ కార్డుగా గుర్తించాలని తెలిపారు. కార్మికుల నామినికి బెనిఫిట్స్ అందించాలని, దహన సంస్కారం ఖర్చు 20 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏప్రిల్ 21, 22వ తేదీలలో శంషాబాద్, రంగా రెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్, నాయకులు గజ్జల సురేందర్, మ్యాక యాదయ్య, రాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్న ధర్మకర్త పై చర్యలు తీసుకోవాలి



కొమురవెల్లి ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)

కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టం మహాశివరాత్రి పర్వదినాన పెద్దపట్నం రోజున వివాదాస్పద ఆలయ ధర్మకర్త జయప్రకాష్ రెడ్డి పాదరక్షలు ధరించి చేతిలో కర్ర పట్టుకొని పెద్దపట్నం మొత్తం కలియ తిరిగి భక్తులపై బూతు పురాణంతో తిట్టటం జరిగింది. 2వ వారంలో కూడా ప్రైవేటు బ్యాంకు సిబ్బంది పై కూడా దౌర్జన్యం చేయడం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు తెలిపారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ను నియమించ కుండా ఇలాంటి వివాదాస్పద వ్యక్తులకు ఆలయ ధర్మకర్తగా నియమించి ఆలయ పవిత్రతను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ పార్టీ పలుపడుతుందని తెలిపారు. ఆలయ ధర్మకర్త జయప్రకాష్ రెడ్డి పై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున కమిషన్ కార్యాల యాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్, కొండ శ్రీధర్, సిలివేరు కనకమల్లేశ్, గొల్లపల్లి ఆంజనేయులు, రమేష్, స్వామి, కనకచారీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపట్నంలోకి చెప్పులు వేసుకొని తిరిగినఆలయ ధర్మకర్తను బర్తరఫ్ చేయాలి

**- దేవాలయ పవిత్రతను భగ్నం**
**- చేస్తున్న పాలకమండలి సభ్యులు**



కొమురవెల్లి ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి)

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ సిద్ది పేట జిల్లా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దపట్నం వేసే దగ్గర ఆలయ ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డి చేతిలో కర్ర పట్టుకొని పాదరక్షలు వేసుకొని పెద్ద పట్టణం వేసే దగ్గర అటు ఇటు తిరుగుతూ భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా పెద్ద పట్నం దగ్గర తిరుగుతూ పెద్దపట్నం పవిత్రతను అపవిత్రం చేశాడు ఒక ఆలయ ధర్మకర్తగా ఉండి పెద్ద పట్నం దగ్గర పాదరక్షలు వేసుకొని తిరగడం చాలా సిగ్గుచేటు కావున దేవదాయ శాఖ మంత్రి శ్రీ కొండా సురేఖ మేడం అతన్ని భర్తరఫ్ చేసి భక్తుల మనోభావాలను కాపాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల కమిటీ సభ్యులు అత్తిని శారద తేలు ఇస్తారి తాడూరి మల్లేశం నీల బిక్షపతి కర్రల్లో ఎల్లయ్య కానుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం

**రామారం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ తరలివచ్చిన భక్తజనం**



రాయపోల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల పరిధిలోని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివపార్వతుల కళ్యాణం వేద పండితులతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున రామారం గ్రామంలోని వాడవాడ లో రథ ఊరేగింపు డీజే సప్పుల్లతో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రథ ఊరేగింపులో పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మహా దేవుడైనటు వంటి శివ పర్వతల కళ్యాణం అనంతరం రత ఊరేగింపు నిర్వహించేవారు. ఈ సంవత్సరం సాయంత్రం కాకుండా మరుసటి రోజు ఉదయాన్నే గ్రామ ప్రజల సమక్షంలో డీజే సప్పుల్లతో గ్రామంలోని చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఊరేగింపు రథోత్సవ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తాజా మాజీవైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి రాజకీయ నాయకులు, తాజా మాజీ సర్పంచ్, సరోజన హనుమంతు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్ దినోత్సవం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి, బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా! అనిపించి, అబ్బరపరిచారు. సైన్స్ ప్రాజెక్టను పరిశీలించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రముఖులు పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చూసి అభినంది ంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి, బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతు నేటి బాలలే రేపటి పౌరులు, ఈరోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయని ఉద్బోదించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మహాత్ముల అడుగుజాడల్లో పయనించి, గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల, విద్యార్థులలోని సృజనాత్మకత బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు.



కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులకు నగదు బహుమతులతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విద్య ప్రవేటికరణను వ్యతిరేకిద్దాం బిడిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

రాయపోల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ నిలబెట్టుకోవాలని,ప్రభుత్వ విద్యను పరిరక్షించుకుందామని,నాణ్యమైన సమాన విద్యను అందించాలని,విద్య ప్రైవేటికరణను వ్యతిరేకిద్దామని శుక్రవారం నాడు గజ్వేల్ మండల్ లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు పాదయాత్రలో బాగంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించారు. రానున్న 2025-26 బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టు కోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అసర్ నివేదిక స్పష్టం చెసిందన్నారు.అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బదులు పాడుబడ్డాయని పేర్కొన్నది. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక తెల్పిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 2024 అబ్ స్టాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని తెలియ



జేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ,ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని విన్నవిస్తున్నామన్నారు. గురు కులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని కొరుతున్నామన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని ,ప్రభుత్వ పర్యవేక్షణ మరింత పకడ్బందీగా చేయాలి. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు మైసయ్య,తుమ్మ బాల్ నర్సింలు, దార మల్లేశం, గద్ద భూమవ్వ, కొప్పు లక్ష్మీ,పెర్క లక్ష్మీ,సిద్దం నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

జగదేవపూర్: ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)

మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా మాదిగ బిడ్డలు అందరు జరుపుకోవాలని జగదేవపూర్ మండల కేంద్రంలో బుడిగే మహేష్ ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు,మాసపాక యాదగిరి మాదిగ జేఏసీ జగదేవపూర్ మండలంఅధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపునిచ్చారు జగదేవపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మాదిగ అమరవీరుల దినోత్సవం జరపాలని గ్రామ కమిటీలకు పిలుపు నిచ్చారు మాదిగ జాతి కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు ఎప్పటికి ఈ మాదిగలు మరచిపోవద్దు అని అన్నారు 30 ఏండ్లు ఎ బి సి డి వర్గీకరణ ఉద్యమం లో క్రియాశీలకంగా పోరాటం చేసి అమరులైన ప్రతి అమరునికి వారి త్యాగలకు జోహార్లు అర్పించాల్సిన భాధ్యత ప్రతి మాదిగ బిడ్డది అని అన్నారు రేపు ప్రతి గ్రామం లో మాదిగ అమరుల



దినోత్సవం జరపాలని కోరినారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, గడ్డమీది మల్లేశం, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కడప కుమార్,పీర్లపల్లి గ్రామ అధ్యక్షులు అభి నర్సిములు స్వామి జె ఎ సి ఉపాధ్యక్షులు కర్రే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల రమేష్

చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి):

మండల పరిధి రాముని పట్ల గ్రామంలోని భవనం నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా జేరిపోతుల. రమేష్ , ఉపాధ్యక్షులు శనిగరం .సాయిలు, కార్యదర్శిగా పోతరాజు. ప్రవీణ్ ,ప్రధాన కార్యదర్శిగా వెంకటపురం .మహేష్, క్యాషియర్ కర్రె.అశోకు, ప్రధాన కార్యదర్శి పోతరాజు. రమేష్, ధైదేల యాదయ్య, సలహాదారులు కర్రె. మాణిక్యం, లక్ష్మయ్య ,మల్లయ్య,నర్సయ్య, రాజలింగం ,లక్ష్మణ్ ,లింగయ్య ,చంద్రయ్య ,నరసయ్య, రూబెన్ ,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులను ఎల్లవేళలా ఏ సమస్య వచ్చిన వెన్న అంటూ ఉండి ఆదుకుంటామన్నారు. నాపై నమ్మకం ఉండి నాకు పదవి ఇచ్చినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

**చేర్యాల ప్రజాజ్యోతి:**

మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు చేర్యాల సర్కిల్ కార్యాలయంలో ఆవరణలో చేర్యాల సిఐ శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని,



తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 28 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానసా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రయోగాలు అద్భుతం గా ఉన్నాయి ఎస్ ఐ చంద్రమోహన్

**జగదేవపూర్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)**

జాతీయ సైన్స్ దినోత్సవం ను పురస్కరించుకుని మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థుల చేత తయారు చేయబడిన ప్రయోగాలను ప్రదర్శించారు. ముఖ్యాతిథులుగా మండల విద్యాధికారి మాధవరెడ్డి, ఎస్. ఐ చంద్రమోహన్ ,కాంప్లెక్స్ ఎచ్. ఎమ్ .సైదులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్పో చాలా బాగుంది అని అభినందించారు. విద్యార్థుల చేత తయారు చేయబడిన ప్రయోగాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ప్రయోగాల ను వివరించడాన్ని చూసి అభినందించారు. మొత్తం 60కి పైగా ప్రయోగాల ను తయారు చేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల్లో పోటీతత్వాన్ని తట్టుకోవడం కూడా అవసరమని అన్నారు. విద్యార్థులకు చదువు మాత్రమే కాదు సంస్కారం కూడా నేర్పాలి అని అన్నారు. చదువు తో పాటు సంకృతి సంస్కారం అవసరమని తెలిపారు. నిత్యజీవితంలో ఉపయోగపడే ప్రయోగాలు చేయడం సంతోషమని గుర్తుచేశారు. పాఠశాల తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని చూసి అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిజిటల్ విద్యావిధానం ద్వారా విద్య




అందించడానికి యాజమాన్యం ముందుకు రావడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి రెడ్డి, ఇంచార్జి రేణుక, ప్రొఫైల్ సిద్దిపేట జిల్లా మేనేజర్ ఉదయ్ ప్రభాకర్, వరంగల్ ఏరియా మేనేజర్ సతీష్, ఉపాధ్యాయ బృందం, కరాటే అసోసియేషన్ జిల్లా బాద్యులు ఆంజనేయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా గొప్ప పుణ్యకార్యం





**- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం**

**- భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసిన అత్తెలి జగన్నాథ్ రెడ్డి**

**(చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**

అన్నదానం మహా ప్రసాదం అని అన్నదానం చేయడం ద్వారా ఎంతో పుణ్యం లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జాతరకు వచ్చే భక్తులకు చేవెళ్ల వాస్తవ్యులు అత్తెలి జగన్నాథ్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానం కు ఏది సరితూగదని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అత్తెలి జగన్నాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శ్రీమన్ రెడ్డి, శ్రీ నికేత్ రెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. స్థానిక నాయకులతో, భక్తులతో కలిసి 'బాజీరావు' పద్ధతిలో భోజనం చేశారు. అనంతరం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాలు చేసే అవకాశం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి దైవ దర్శనం కోసం వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకే ప్రతి మహా శివరాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చేర్యాల ప్రజాజ్యోతి :**

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరంనాయకులు అందే అశోక్, అంబటి అంజయ్య, బండోజు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టీయూఎఫ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి చేర్యాల పోస్ట్ ఆఫీసు నుంచి పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఉద్యమకారులు కేసులు పాలై జైలు జీవితాలు గడిపి ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, ఉద్యమ కారుల పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యమ కారులకు 25 వేల రూపాయల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డు, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు ఎండీ. జహురద్దీన్, తౌట రమేష్, గజ్జల సురేందర్, మ్యాక యాదయ్య, అంజయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓక్లే ఇంటర్నేషనల్ స్కూల్లో విజ్ఞాన ప్రదర్శన



**చేర్యాల ప్రజాజ్యోతి :**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చేర్యాల పట్టణంలోని ఓక్లె ఇంటర్నేషనల్ స్కూల్లో విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. డాక్టర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న 'ది రామన్ ఎఫెక్ట్' కనుగొన్నందుకు గౌరవసూచకంగా దీనిని జరుపుకుంటారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే, రోజువారీ జీవితంలో సైన్స్ మరియు టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియ జేయడం. ఈ రోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రయోగాల ను తిలకించారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులువిద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

## జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్



హుస్నాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించి వారిని అభినందించారు. విద్యార్థుల వసతి గృహాన్ని సందర్శించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో ఆరా తీశారు. వంటగదిని సందర్శించి వంట సామాగ్రి, భోజనాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల విశ్రాంతి గదిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుంద రీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్జి నర్సిమ్హ యాదవ్ ఆధ్వర్యంలో బ్యాట్మింటన్ నైట్ టోర్నమెంట్



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 26, 27తేదీల్లో దివంగత గజ్జి. యాదయ్య,రాజమ్మ యాదవ్ జ్ఞాపకార్థం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తొర్రూరు రోడ్డు భారత్ పెట్రోల్ బంకు సమీపంలో గల ఎస్ వి ఎస్ ఇండోర్ స్టేడియంలో గజ్జి. నర్సిమ్హ యాదవ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ నైట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆటల్లో గెలుపొందిన విజేతలకు గజ్జి నరసింహ యాదవ్ చేతుల మీదుగా లక్ష రూపాయల నగదు పారితోషికంతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి గజ్జి నరసింహ యాదవ్ శ్రీకారం చుట్టి గజ్జి యాదయ్య, రాజమ్మ యాదవ్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్య క్రమంలో గజ్జి బాలు యాదవ్, సునీల్ గౌడ్, మల్కాపురం బాబు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోర్కా రాము ముదిరాజ్, మురళి గౌడ్,సుధాకర్ రెడ్డి,కౌశిక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే




నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్పో- 2025 , శ్రీ త్రివేణి స్కూల్ చంపపేట్ నందు నిర్వహిం చారు మాస్టారు శ్రీ అమన్ మూడ వ తరగతి విద్యార్థి పాల్గొనడం జరిగింది సేవ్ వాటర్ సేవ్ ఎర్త్

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్




– బీ2బీ ఎక్స్పో 2025 ప్రారంభం




శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఈ), బీ2బీ ఎక్స్పో 2025ను గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్లో ముఖ్య అతిథి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సదస్సు మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించే ఒక వేదిక. ఇది నెట్వర్కింగ్, నేర్చుకోవడం ,సహకారం వంటి అవకాశాలను అందిస్తుంది. ఇది పారిశ్రామిక నాయకులను, విధాన నిర్ణయాధి కారులను, గ్లోబల్ ట్రేడ్ ప్రతినిధులను, మహిళా వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకు వచ్చింది. రెండు రోజుల ఈ సమ్మిట్లో ఎలక్ట్రిక్ వెహికల్స్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, గ్రామీణ నుంచి గ్లోబల్ మార్కెట్ల వరకు వంటి వివిధ అంశాలపై ఎనిమిది ప్యానెల్ చర్చలు కలవు. మహిళా వ్యాపారవేత్తలు తమ ఉత్పత్తులు, సేవలు ప్రదర్శించేందుకు ప్రత్యేక బీ2బీ ఎక్స్పో నిర్వహించారు. ఈ మీట్లో పీఎస్యూలు, సాఫ్ట్వేర్ కంపెనీలు, ఇతర ప్రధాన సంస్థలు సహా 40 పైగా కొనుగోలు సంస్థలు, 70 విక్రేతలు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 108 మంది మహిళా వ్యాపారవేత్తలను వారి విశేష సేవలకు గుర్తింపుగా సత్కరించనున్నారు. ముగింపు వేడుకలో శక్తి అవార్డులు అందజేయ నున్నారు. ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంటర్ ప్రెన్యూర్స్ వివిధ రంగాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను ప్రేరేపిం చడం, స్థిరమైన వ్యాపార వృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ భారత ప్రభుత్వ మైక్రో,చిన్న మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ) అంతర్జాతీయ సహకార పథకం మద్దతు పొందింది. భారత్ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడంలో మహిళా వ్యాపారవేత్తల పాత్ర ఎంతో కీలకం అని ఇది తెలియజేస్తుంది. మహిళల ఆధ్వర్యంలో నడిచే వ్యాపారాలు ఎంఎస్ ఎంఈలలో 20 శాతం ప్రాతినిధ్యం వహిస్తూ.. 23 శాతం మందికి ఉపాధి కల్పిస్తున్నారు. దేశ జీడీపీలో 13.5 నుంచి 15 శాతం వరకు వాటా కలిగి ఉన్నారు. ఈ వేడుక 'ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, అండ్ క్రాస్-బోర్డర్ కోలాబరేషన్' అనే థీమ్తో జరుగుతుంది. ఇది ఆధునిక వ్యాపార విధానాలు అవలంభించడం, పర్యావరణహిత అభివృద్ధిని ప్రోత్సహించడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడం వంటి అంశాల ద్వారా మహిళా వ్యాపారవేత్తలను సమర్థంగా అభివృద్ధి చేయడానికి దోహదపడుతుంది. వేగంగా మారుతున్న వ్యాపార ప్రపంచంలో మహిళలు స్థిరంగా ఎదగడానికి, విజయం సాధించడానికి ఇది తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,మైక్రో, చిన్న - మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ మెర్సీ ఎపావో, విశిష్ట అతిథులుగా మెరు ఇంటర్నేషనల్ స్కూల్స్ వ్యవస్థాపకురాలు మేఘనా రావు,అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి, సీఐఐ, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ సీ శేఖర్ రెడ్డి,మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్, అంతర్జాతీయ వక్తలు సీఓఓ, యూఎస్టీ ల్యాబ్,యూఏఈ అనురాగ్ సింగ్, బ్లాక్చైన్.కామ్ (యూకే) అధ్యక్షుడు, సహ వ్యవస్థాపకుడు నికోలస్ కేరీ, యూకే కాన్సులేట్ బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, యూఎన్సీసీ, స్పెయిన్, మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఓవైస్ సర్మద్, అర్టీస్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ రుబిలిన్ హెర్నాండెజ్, సీఓడబ్ల్యుఈ జాతీయ అధ్యక్షురాలు లలిత ఆలూరి, వ్యవస్థాపక డైరెక్టర్ ఉమా గురా, జాతీయ ఉపాధ్యక్షురాలు నిధి తోష్నీవాల్, మాజీ జాతీయ అధ్యక్షురాలు మధు త్యాగి, జాతీయ కార్యదర్శి-1 నీరజా రెడ్డి, జాతీయ కార్యదర్శి-2 జ్యోత్స్నా చెరువు, జాతీయ కోశాధికారి దర్శి అపర్ణ, జాతీయ సంయుక్త కార్యదర్శి-1 మీతూ పురి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్స్ దివ్య ఔషధం



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్సు సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్స్ దివ్య ఔషధమని,దానిని అందిపుచ్చుకోవడానికి నేటితరం విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు. సైన్స్ డే పురస్కరించుకొని హయత్ నగర్ ఖల్స బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలోవిద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రాథమిక పాఠశాల నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని నో వేస్ట్ లో కాస్ట్ పద్ధతిలో తమ చుట్టూ ఉన్న పనికిరాని వస్తువులను సేకరించి సబ్జెక్టు వారిగా రూపొందించి ప్రదర్శించిన తీరు అందరినీ ఆశ్చర్యకితులను చేసింది. మానవ ఆలోచనలకు అనుగుణంగా శాస్త్రీయ సూత్రాలను ఎలా ఉపయోగకరంగా మార్చుకోవచ్చును విద్యార్థులు తాము రూపొందించిన వస్తువుల ద్వారా తెలియజేశారు. ఒక చర్య మరో చర్యకు పాతది కొత్త దానికి ఎలా రూపం ఇస్తుందో వారి ప్రయోగాల ద్వారా నిరూపించారు. తెలుగు విభాగంలో బుర్రకథ జాతీయ సమైక్యతను తెలిపే నృత్య ప్రదర్శన మానసిక ఉల్లాసాన్ని కలిగించే పాత తరం ఆటలు హిందీ విభాగంలో మహాభారతంలోని పాత్రల పరిచయాలు అందులోని ఘట్టాలు ప్రదర్శించిన తీరు కళాత్మకతకు అద్దం పట్టాయి. తమ పిల్లలు ఇంట్లో ఎంతో సాధారణంగా కనిపిస్తారని,నేడు వారు రూపొందించిన పరికరాలు చెప్పే విధానం చూస్తే తాము ఎంతో ఆశ్చర్యానికి లోనవుతున్నామని,తమ పిల్లల భవిష్యత్తు కోసం శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందనివిజ్ఞాన ప్రదర్శనకు విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఏజీఎం సతీష్ మాట్లాడుతూ ప్రారంభంలో మానవుడు ప్రకృతి పరిశీలన ప్రకృతితో నిత్యంతను పడిన సంఘర్షణ నుండి ప్రకృతి రహస్యాలను క్రోడీకరించి వాటిని ఒక క్రమ పద్ధతిలో సమాజానికి అందించారని, కాలక్రమేణ అనేక మార్పులు చోటు చేసుకోవడంతో విద్యార్థుల శాస్త్రీయ అవగాహనకు పాఠశాల కేంద్ర బిందువైంది అన్నారు. గణిత శాస్త్రం భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం,అను వాటిని తాము చదువుతున్నప్పుడు తమ మనసులో కలిగిన మరో కొత్త విషయాలకు విద్యార్థులు తమ సృజన జోడించి ప్రదర్శించడం ఎంతో బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి,ఆర్ ఐ వెంకట్ రెడ్డి,హయత్ నగర్ ఖల్స బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ జె.కిరణ్మయి, ఏవో శేఖర్,డీన్ ఉమాకాంత్,ఇన్ చార్జి రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవము

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల జవహర్ నవోదయ విద్యాలయ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో 'సైన్స్ డే ని నిర్వహించారు.ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు అందరూ అనేక రకాల విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన చిత్రపటాలు వివిధ రకాల ప్రాజెక్టులు ప్రాజెక్ట్ నమూనాలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శనకు ఉంచారు ఈ వైజ్ఞానిక ప్రదర్శన అటు విద్యార్థిని విద్యార్థులను ఇటు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులను ప్రదర్శనను తిలకించిన చిన్న పెద్దలందరికీ కూడా ఆనందోత్సాహాలకు గురిచేసినవి.ఈ కార్యక్రమంలో సర్ సీ. వీ. రామన్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి.విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర ఆచార్యులు ఆచార్య జి.వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశ వ్యాప్తంగా హైస్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో సైన్స్ పరిశోధనా కేంద్రాలలో జాతీయ సైన్స్ డేను ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో నిర్వహించు కోవడం జరుగుతూ ఉంది. ఈ సంవత్సరపు ఉద్దేశ్యం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సైన్సు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అని అన్నారు.సర్ సీ. వీ. రామన్ తన పరిశోధనను ఆవిష్కరించిన రోజు. సీ. వీ. రామన్ ఎఫెక్ట్ అంటే కాంతి కిరణం ద్రవము, ఘనము వంటి యానకాలను దాటినప్పుడు ఆ యానకము ద్వారా ప్రయాణించే కాంతిలో కొంతభాగము రంగు మారుతుంది.ఈ ప్రభావాన్ని రామన్ ఎఫెక్ట్ అంటారు. ఈ పరిశోధనకు గాను సీ.వీ.రామన్ కి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. సీ.వీ.రామన్ ప్రపంచ గగన వీధులలో మన దేశ పతాకాన్ని రెపరెపలాడించిన గొప్ప భౌతిక శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన భౌతిక శాస్త్రంలో అనేక పరిశోధనలు చేశారు. ఆయన చిన్నతనం నుండి కూడా తెలివైన, చురుకైన విద్యార్థి. భౌతికశాస్త్రంలో విశేషమైన ప్రతిభా పాటవాలను చూపారు.ఆయనను దేశవిదేశాలలో అనేక గౌరవ డాక్టరేటు పురస్కారాలు వరించాయి.ఆయన మనదేశంలో వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్



బహుమతి పొందిన కాంతి పుంజం.అలాగే ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం అని కొనియాడారు.ఆనాటి అరకొర వసతులతోటే ఆయన తన పరిశోధనలను కొనసాగించారు. ఆయన పరిశోధన కేవలం రెండువందల రూపాయల వ్యయం గల పరికరాలతో తన పరిశోధనను ఆవిష్కరించిన గొప్ప విజ్ఞాన శాస్త్రవేత్త అని కొనియాడారు.సైన్స్ ప్రజలకోసం, ప్రగతి కోసం అని ఆచార్య వెంకటయ్యగారు పేర్కొన్నారు.విజ్ఞానశాస్త్రం మన దైనందిన జీవితంలో ఒక భాగము.ముఖ్యంగా విద్యారంగం, వ్యవసాయ రంగం,రసాయన రంగం, వైద్య రంగం, శక్తి, పరిరక్షణ,రవాణా, కమ్యూనికేషన్,రక్షణ రంగం,ఆర్థిక శాస్త్రం, విశ్రాంత మరియు అన్వేషణపై ప్రజా విధానం మరియు వ్యక్తిగత నిర్ణయాలను సైన్స్ తెలియజేస్తుంది. సైన్స్ మన జీవితాన్ని సౌకర్యవంతంగా, సుసంపన్నంగా మార్చిందన్న విషయం అందరూ అంగీకరించేదే. క్రొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించడానికి వ్యక్తిగత, సమిష్టి సమాచారము తీసుకోవడానికి ఉపయోగ పడుతుంది అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం వలన మూఢనమ్మకాలైన బాణామతి,చేతబడి, భ్రూణ హత్యలు మొదలైన వాటి బారిన పడి ఆస్తి నష్టమే కాకుండా ప్రాణనష్టం కూడా జరుగుతుంది. వీటికి పరిష్కార మార్గము సైన్స్ లో ప్రగతి సాధించడమే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్.మిత్రి, అధ్యాపకులు శ్రీనివాసరావు,బి రామచంద్రు,ఎం చౌదరి, ఎం ఆది నారాయణ రెడ్డి, ప్రసన్న కుమార్ ఈ పి టి ఆర్ ఐ గచ్చిబౌలి సభ్యులు విద్యార్థినీ,విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ విజ్ఞాన దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలోజాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం (సైన్స్ డే) సందర్భంగా నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్ -2025 ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు.ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు. దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని కోరారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు.సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్,అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కీలక అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం. ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిధాని, హెచ్ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్



కారిడార్ ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. హైదరాబాద్- బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తాం. దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది.ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయి అని ముఖ్యమంత్రి తెలిపారు.

# సర్ సివి రామన్ అవార్డు-25 అందుకున్న ప్రొఫెసర్ కుమార్ మొలుగారం



**ముషీరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :**

ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సివి.రామన్ మొదటి వారని ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ.కుమార్ మోలుగరం అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ సివి రామన్ ఆదర్శాలు నేటి నేటి విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని సైన్స్ రంగంలో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ఓయూ వైస్ ఛాన్సర్ కుమార్ ను సర్ సివి.రామన్ ఎక్సలెన్సీ అవార్డు-25ను సన్మానించి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ ఇంజనీర్ పడిగా ఉజ్వల్ చందర్, లైయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్ చాంద్ మునోత్ జైన్, సంస్థ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రోగ్రాం అడ్వైజర్ డా.రవితేజ, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ లు ఓయు వైస్ ఛాన్సలర్ ప్రొ.కుమార్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.

# సీఎం సహాయనిధితో పెద ప్రజలకు కార్పొరేట్ వైద్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**



సీఎం సహాయనిధితో పెద్ద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతుంద ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చెవుల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాబాద్ మండలం చేవెళ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహయనిధి చెక్కులను అందజేశారు. మొత్తం 27 చెక్కులు 10 లక్షల 97 వేల రూపాయల లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహయనిది పేదలకు వరమని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి అండగా ఉందన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారంటే దానికి కారణం సీఎం సహాయనిధి అని గుర్తు చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేదల కోసం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలవంత్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మార్పల్లి కృష్ణారెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, రాములు, నర్సింలు, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా అకాడమిక్ ఫెయిర్ ప్రదర్శన

**– పురాణాలను కండ్లకు కట్టినట్లు చూపించిన విద్యార్థులను ప్రశంసించిన ఏజీఎం వేణుగోపాల్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి, వివేకానంద నగర్ మాధవరం నగరంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు అకాడమిక్ ఫెయిర్ ప్రదర్శనను అద్భుతంగా నిర్వహించారు. విద్యార్థులందరూ తమ విభాగాలలో విజ్ఞాన ప్రతిభను చాటుతూ తల్లిదండ్రులకు మరియు ప్రేక్షకులకు కనువిందు కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పురాణాలను కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ, వారు పుస్తకాలలో నేర్చుకున్న జ్ఞానాన్ని కళ్ళ ముందు అద్భుతంగా ప్రదర్శించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ శ్వేతా, ఆర్ఐ కృష్ణ, ఏవో అవినాష్, అకాడమిక్ డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఈ నెల 3 సోమవారం నుండి 5వ తేదీ బుధవారం వరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం లో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వహణ ధర్మకర్త ఊదరి భక్త భీమయ్య సత్తెమ్మ తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు.



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## విద్యార్థులకు స్వేచ్ఛనిస్తే అద్భుతాలను సృష్టిస్తారు : డాక్టర్ పి విజయ

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి):**

విద్యార్థులు ఎంతో వేగంగా ఆలోచిస్తుంటారని, అనునిత్యం కొత్తదనం కోసం పరితపించే నూతన శాస్త్రవేత్తలని, వారికి తగిన స్వేచ్ఛను ఇవ్వగలిగినప్పుడు ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో ఆశ్చర్యమేమీ లేదని డాక్టర్ పి. విజయ అన్నారు. ఈ మేరకు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి యేటా ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కె.వాణి ప్రసాద్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్పో - 2025 కార్య క్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు తయారు చేసిన టువంటి వివిధ నమూనాలను ఆసక్తిగా పరిశీలించి వాటి పనితీరునుగురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ క్రమంలో డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఎంతో దోహద పడుతుందన్నారు .సైన్స్ డే రోజున ఆయా తరగతుల విద్యార్థులు తయారుచేసి వివిధ ప్రాజెక్టులు, సహజ సిద్ధమైన శాస్త్ర సాంకేతిక నమూనాలు ఇతర విద్యార్థుల లో పోటీ తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. నేటి బాలలే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడం ద్వారా రేపటి సైంటిస్టులు గా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులందరూ చురుకుగా



పాల్గొని తమ ప్రతిభకు సాన పెట్టుకోవడం, నూతన ఉత్సాహాన్ని కనబరచడం అభినందనీయమని,రాబోయే కాలంలో విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా ఎదగాల్సిన అవసరం ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు వాణి ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో బోధనతోపాటు, విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించుకొని వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ చైతన్య పాఠశాల అంటేనే ఓవైపు బోధన, ఇంకోవైపు పోటీతత్వం, మరోవైపు సృజనాత్మకతకు నిదర్శనమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఏజీఎం. శివరామకృష్ణ, ప్రాంతీయ ఇంచార్జ్ పద్మజ, అకాడెమిక్ డీన్ వి. రాజేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి,సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే

**– శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న మహేందర్ రెడ్డి**

**– మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ మంగలి యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే**

**చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**

చేవెళ్లలో మహా శివరాత్రి జాతర పురస్కరించుకొని చేవెళ్లలో కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి ఆధ్వర్యంలో జాతరకు విచ్చేసిన భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. అలాగే మాజీ ఎంపీపీ బాలరాజు ఆధ్వర్యంలో నూతన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. అన్నదానం ఏర్పాటుచేసిన మంగలి బాలరాజ్ యాదగిరి లను అభినందించారు. అన్ని దానాల కన్నా అన్నదానం ప్రధానమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెల్లగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీ.ఎస్.సీ.ఎస్ హాస్పిటల్ ను సందర్శించిన టిఐఎఫ్ ప్రతినిధులు

**ముషీరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :**

తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్) ప్రత్యేక ప్రతినిధి బృందం నగరంలోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ(టిఎస్ సిఎస్) యొక్క ప్రత్యేక యూనిట్ అయిన కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ పేషెంట్స్ (కెహెచ్ఆర్సిటిఎస్సిఎస్)ని సందర్శించినట్లు టీ.ఎస్.సీ.ఎస్ హాస్పిటల్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీ.ఎస్.సీ.ఎస్ ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద, ఉత్తమమైన హాస్పిటల్గా గుర్తింపు పొందిందన్నారు. తలసేమియా రోగుల సంరక్షణలో అచంచలమైన అంకిత భావంతో అవసరమైన వారికి 100 శాతం ఉచిత సేవలను అందిస్తోందన్నారు. ఇటలీ, గ్రీస్లో ఉన్న తలస్సేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ నుండి ప్రముఖ వ్యక్తులచే క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత ఈ గుర్తింపు టీఎఫ్ఐచే ధృవీకరించ బడిందన్నారు. గ్రీస్లోని యూనివర్సిటీ ఆఫ్ సైప్రస్ మెడికల్ స్కూల్లో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన ఆంటోనియో పిగా, డా.డిమిట్రియోస్ ఫార్మాకిస్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం హాస్పిటల్ ను సందర్శించి



సంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు. ఈ పర్యటనలో ప్రెసిడెంట్ డా.చంద్రకాంత్ అగర్వాల్, సిఇఓ, సెక్రటరీ డా.సుమన్ జైన్, వైస్ ప్రెసిడెంట్ రత్నావళి, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# గాంధేయ సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

**– నిజమైన గాంధేయ వాదానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :**

నిజమైన గాంధేయ వాదానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్వాగతం పలికారు. శుక్రవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సహా పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలతో పాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సీనియర్ నాయకురాలని, పార్టీలో అనేక హోదాలలో వారు పని



చేశారని, మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని అన్నారు.

# విజ్ఞానంతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

విజ్ఞానంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్స్ దివ్య ఔషధమని,దానిని అందిపుచ్చుకోవడానికి నేటితరం విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం టి.సతీష్ అన్నారు. సైన్స్ డే పురస్కరించుకొని తుర్కయంజాల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల లో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని నో వేస్ట్‌లో కాస్ట్ పద్ధతిలో తమ చుట్టూ ఉన్న పనికిరాని వస్తువులను సేకరించి సబ్జెక్టు వారిగా రూపొందించి ప్రదర్శించిన తీరు అందరినీ ఆశ్చర్యకితులను చేసింది. మానవ ఆలోచనలకు అనుగుణంగా శాస్త్రీయ సూత్రాలను ఎలా ఉపయోగ కరంగా మార్చు కోవచ్చును విద్యార్థులు తాము రూపొందించిన వస్తువుల ద్వారా తెలియజేశారు. తమ పిల్లలు ఇంట్లో ఎంతో సాధారణంగా కనిపిస్తారని, నేడు వారు రూపొందించిన పరికరాలు చెప్పే విధానం చూస్తే తాము ఎంతో ఆశ్చర్యానికి లోనవుతున్నామని, తమ పిల్లల భవిష్యత్తు కోసం శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని విజ్ఞాన ప్రదర్శనకు విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఏజీఎం సతీష్ మాట్లాడుతూ ప్రారంభంలో మానవుడు ప్రకృతి పరిశీలన ప్రకృతితో నిత్యం తను పడిన



సంఘర్షణ నుండి ప్రకృతి రహస్యాలను క్రోడీకరించి వాటిని ఒక క్రమ పద్ధతిలో సమాజానికి అందించారని, కాలక్రమేన అనేక మార్పులు చోటు చేసుకోవడంతో విద్యార్థుల శాస్త్రీయ అవగాహనకు పాఠశాల కేంద్ర బిందువైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకట్ రెడ్డి, తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి మణి, డీన్ రాకేష్, కోఆర్డినేటర్ జితేందర్, ఏవో శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముగిసిన తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి అఖండ అష్టం

**– వెల్లడించిన సమితి రాష్ట్ర అధ్యక్షులు బినయ్ కుమార్ యాదవ్**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దుర్గామాత దేవాలయం ఇందిరా నెహ్రూ నగర్ మల్కాజిగిరిలో తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బినయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అఖండ అష్టం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉమాకాంత్ యాదవ్, బాలమ్ రాయ్ తన బృందంతో హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా భోజ్‌పురి కమ్యూనిటీ, రాజ్‌పుత్ కమ్యూనిటీకి చెందిన గిర్జా శంకర్ బియాస్, ధనంజయ్ సింగ్, పప్పు సింగ్ సంతోష్ సింగ్, సచిన్ సింగ్, బాలాజీ నగర్‌కు చెందిన భవేష్ యాదవ్ తన బృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ సతీష్ గౌడ్, బీజేపీ నాయకులు హాజరయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణ హరే కృష్ణ కీర్తనలు ఆలపించి, ప్రసాదాన్ని స్వీకరించిన ప్రజలందరికీ స్వాగతం పలికారు. అనంతరం కమిటీలోని సీనియర్ అధికారులు జయనాథ్ సింగ్, శంభునాథ్ భగత్, దశరథ్ సింగ్, కామేశ్వర్



భగత్, చంద్ర దేవ్ సింగ్, సుభాష్ యాదవ్, రాజ్‌నందన్ సింగ్, గేయానంద్ రాయ్, సురేశ్ యాదవ్, ప్రజలందరికీ ఘన స్వాగతం పలికారన్నారు. భగత్, ఉత్తమ్ యాదవ్, లాలన్ మిశ్రా, ఆనంద్ గుప్తా, దీపక్ గుప్తా, మనోజ్ భగత్, సునీల్ భగత్, మున్నా భగత్, రంజిత్ యాదవ్, బినోద్ గుప్తా, ఎం.బిజేంద్ర గుప్తా, గోవింద్ యాదవ్, జితేంద్ర గుప్తా, సునీల్ యాదవ్, గోపాల్ భగత్, గుల్షన్ కుమార్, సతీష్ యాదవ్, మున్నా యాదవ్, ప్రభూ ఖాండ్, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యఫ్ జాడ్ కార్ కేర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూల శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ ఏ యల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై యఫ్ జాడ్ కార్ కేర్ ను ప్రారంభించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యఫ్ జాడ్ కార్ కేర్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని యువతి,యువకులు నైపుణ్యత ఉన్న రంగాలలో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ మజారుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ షరీఫ్ ఖురేషి, జావిద్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

128 – చింతల్ డివిజన్ లోని టివిఆర్ మోడల్ స్కూల్ నందు "స్పెక్ట్రం –5" పేరుతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనా త్మకత తో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ రషీదా రఫీ, నాయకులు చింతల్ అసోసియేషన్ సభ్యులు రవి, మురళి, టెంపుల్ కమిటీ సభ్యులు జగన్నాథం, చంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ టీ.కోటిరెడ్డి, కరెస్పాండెంట్ వి.వి.సుబ్బా రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, బి. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 126 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భం

**– కొలను హనుమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

126 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో 126 డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు డి స్వాతి , డివిజన్ అధ్యక్షుడు గణేష్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ రవీందర్, సంజీవరెడ్డి ,శ్యామ్ 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి పాల్గొనడం జరిగింది.

## వివిధ రకాల ప్రాజెక్ట్స్ తయారు చేసి తమలోని ప్రతిభను బహిర్గతం చేశారు




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామరం, కైసర్ నగర్ వాగ్దేవి స్కూల్ విద్యార్థులు. శుక్రవారం జరిగిన సైన్స్ మ్యాక్స్ ఫెయిర్ లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు విజ్ఞానము, భౌతిక శాస్త్రం, జీవవైవిధ్యం, గణితం, ఆంగ్ల, దేశీయ భాషల పరిజ్ఞానంపై పలు రకాల ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో స్టూడెంట్స్ సిద్ధం చేస్కున్న ప్రాజెక్ట్ లు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కెపి వివేకానంద పాల్గొని స్టూడెంట్స్ రెడి చేసిన ప్రాజెక్ట్స్ ను తిలకించారు. విద్యార్థులు సైతం తాము తయారు చేసిన నమూనాల యొక్క వివరాలు, వాటి ఉపయోగాల గురించి అందరికి అర్థం అయ్యేట్లు తెలియజేసారు. ఇందులో పాల్గొన్న పేరెంట్స్ తమ పిల్లల ప్రతిభలను చూసి మురిసిపోయారు. ఇలాంటి సమ్మిట్స్ వల్ల విద్యార్థుల్లో మనోధైర్యం పెంపొందుతుం దని, భవిష్యత్ లో వారు మంచి ఉత్తీర్ణత పొంది ఉన్నత శిఖరాలు అధిరోహింస్తురని వాగ్దేవి స్కూల్ ఛైర్మెన్ మద్దెల సాయి బాబా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ ధాత్రిక నవీన్, సాయి ధరణి ఎడ్యుకేషన్ సంస్థ ఉపాధ్యక్షులు ధాత్రిక సత్యనారాయణ, పాఠశాల టీచర్లు, విజయ రామరెడ్డి కస్తూరి బాలరాజు కమలాకర్ పర్వ శ్రీనివాస యాదవ్ చిన్నబాబు మక్బూత్ శ్రీశైలం యాదవ్ రాజు యాదవ్ గుబ్బల సురేష్ బాలకృష్ణ వెంకటేష్ రాములు సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవికాలం దృశ్య మూగజీవాలను కాపాడుకుందాం

– జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీలోని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వేసవికాలం దృశ్య మూగజీవాలకు ప్రతి ఒక్కరి ఇంటి బయట వాటి దాహన్ని తీర్చేందుకు నీళ్లను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి వెటర్నరీ సిబ్బందితో కలిసి వారి ఇంటి బయట మూగజీవాల కొరకు నీళ్లను ఏర్పాటు చేసి విధంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం వివిధ కాలనీలలో అందరూ బయట వారి వాకిలి పైపులతో కడగకుండా ఒక బకెట్ నీళ్లతో చల్లుకోవాలని మరియు ఇతర అవసరాలకు వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీళ్లను వృధా చేయొద్దని సూచించారు. అదేవిధంగా ఎల్బీనగర్ ప్రజలందరూ మూగజీవాలు నీళ్లు తాగేందుకు ప్రతి ఒక్కరి ఇంటి బయట నీళ్లను బకెట్లలో, టబ్బులలో మరియు పెద్ద బాటిల్స్ ని కట్ చేసి వాటిలలో ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## మత సామరస్యంగా పండుగలు శాంతియుత జరుపుకోవాలి

– ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన శిక్షలు తప్పవు

– నమాజ్ సమయంలో మసీద్ ల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలి

– బాలానగర్ సీఐ నర్సింహా రాజు

బాలానగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :




కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీయులమన్న విషయాన్ని మర్చిపోవద్దని, సామరస్యమే సమాజానికి రక్ష అని, దీనికి ప్రతీకగా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉన్నదని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నర్సింహా రాజు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ అన్ని కులాలు, మతాల వారు సోదరభావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని, నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మస్జిద్ పెద్దలు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా మత పెద్దలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సంఘవిద్రోహ శక్తులు ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసిన వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. బాలానగర్ పోలీసులకు మీ వంతు సహకారం అవసరమని అందుకే డివిజన్ల వారీగా పీస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర, ఆపద సమయంలో డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. భద్రతాపరంగా పోలీసుశాఖ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉందని, అన్ని మతాల వారు ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపు కోవాలని, అందుకు ప్రజలు పోలీసు వారికి సహకరించవలసింది గా సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు : ఏజీఎం శివరామకృష్ణ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 :



విద్యార్థులు ఎంతో వేగంగా ఆలోచిస్తుంటారని, అనునిత్యం కొత్తదనం కోసం పరితపించే నూతన శాస్త్రవేత్తలని, వారికి తగిన స్వేచ్ఛను ఇవ్వగలిగినప్పుడు ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో ఆశ్చర్యమేమీ లేదని ఏజీఎం శివరామకృష్ణ అన్నారు. ఈ మేరకు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి యేటా ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కె. వాణి ప్రసాద్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్పో - 2025 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు తయారుచేసినటువంటి వివిధ నమూనాలను ఆసక్తిగా పరిశీలించి వాటి పనితీరునుగురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి. విజయ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఎంతో దోహద పడుతుందన్నారు .సైన్స్ డే రోజున ఆయా తరగతుల విద్యార్థులు తయారుచేసి వివిధ ప్రాజెక్టులు, సహజ సిద్ధమైన శాస్త్ర సాంకేతిక నమూనాలు ఇతర విద్యార్థులలో పోటీ తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. నేటి బాలలే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడం ద్వారా రేపటి సైంటిస్టులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని వారు పేర్కొన్నారు.ప్రతీ సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభకు సాన పెట్టుకోవడం, నూతన ఉత్సాహాన్ని కనబరచడం అభినందనీయమని, రాబోయే కాలంలో విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా ఎదగాల్సిన అవసరం ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ప్రసాద్ మాట్లాడుతూ. తమ పాఠశాలలో బోధనతోపాటు, విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించుకొని వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థిని టక్ ఆశ్రిత, శాన్వి, టక్ ఆద్య, విద్యార్థినిలు సైన్స్ ఫర్ లో పాల్గొన్నారు.శ్రీ చైతన్య పాఠశాల అంటేనే ఓవైపు బోధన, ఇంకోవైపు పోటీ తత్వం, మరోవైపు సృజనాత్మకతకు నిదర్శనమని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల డాక్టర్ విజయ, ప్రాంతీయ ఇంచార్జ్ పద్మజ, అకాడెమిక్ డీన్ వి. రాజేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం ఊరేగింపు

– స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న బండి రమేష్,

గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :



మహాశివరాత్రి పురస్కరించుకొని కూకట్ పల్లి గ్రామ కొత్త శివాలయం లోని శ్రీ ద్వాదశ భువనేశ్వరి జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రాత్రి శివపార్వతుల కళ్యాణం ఊరేగింపు, అగ్ని గుండాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవ జరిపించారు.ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు..





- నేడు ప్రారంభం కానున్న అన్ని రకాల వైద్య సేవలు ..
- రక్త పరీక్షలు చేయించుకుంటున్న రోగులు ..
- వైద్య పరీక్షలకు వచ్చిన రోగులు ..

సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 28 (ప్రజా జ్యోతి ) బోయినపల్లిలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గత 12 సంవత్సరాలుగా ప్రజల కు ఆలయ నిర్వాహకులు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో పాలీ క్లినిక్ పేరిట ప్రజల కోసం వైద్య సేవలు ప్రారంభించిన నిర్వాహకులు వెంకట్ ధాతల సహకారంతో ఎన్నో సంవత్సరాలుగా అంచెలంచెలుగా క్లినిక్ ను అభివృద్ధి పరిచే క్రమంలో వైద్య సేవలు అందించడం ప్రారంభించారు.ముందుగా రక్త పరీక్షలు , ఆతరువాత ఎక్సరే, ఆ తర్వాత జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సేవలు నెలకు సుమారు ఐదు వేల మంది వినియోగించుకోవడం జరుగుతున్నది. ఈ క్రమంలో రోజు రోజుకు పెరుగుతున్న పేషెంట్ ల వైద్య సేవలు దృష్టిలో పెట్టుకుని మరిన్ని సేవలు అందుబాటులోకి తేవాలని సంకల్పంతో దాతలు టెక్ సిస్టం గ్లోబల్, టెక్ మైక్రో సిస్టం సహకారంతో సుమారు కోటి రూపాయలకు పైగా వెచ్చించి కార్పొరేట్ ఆసుపత్రిని తలపించే విధంగా నూతనంగా అన్ని వసతులతో కూడిన ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. ఈ ఆసుపత్రిలో మార్చి ఒకటి శనివారం నుంచి అన్ని రకాల వైద్య సేవలు ప్రజలందరికీ అందు బాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజా ప్రయోజనాలు ఆలయ అభివృద్ధి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించ దానికి అదే విధంగా ఈ ఆసుపత్రి లో పనిచేసే సిబ్బందికి జీతాలు అందించడానికి కేవలం 50 రూపాయలు మాత్రమే ఫీజులు వాసులు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అతి తక్కువ ఖర్చులకు మెరుగైన వైద్య సేవలు ఓల్డ్ బోయినపల్లి లోని సాయి బాబా మందిరంలో అందు బాటులో ఉన్నాయి ప్రజలు కుల మతాలకు సంబంధం లేకుండా వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. నేటి నుంచి అందుబాటు లోకి రానున్న మరిన్ని సేవలు రేడియాలజీ. దంత వైద్యం, గైనకాలజిస్ట్, చర్మ వ్యాధులకు సంబంధించిన వైద్యం, పిల్లల డాక్టర్ , డే కేర్ , నేత్ర వైద్య సేవలు , ఫిజియో థెరఫీ సేవలు అందుబాటులోకి రానున్నాయి,

# పార్కులలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవ కృష్ణారావు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : బిఆర్ఎస్ ప్రభుత్వంలో పార్కులను అత్యంత సుందరంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పార్కులలో కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శు క్రవారం కెపిహెచ్బి డివిజన్ పరిధిలో గల వివిధ ప్రాంతాలలోని పార్కులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులతో కలసి పరిశీలించారు. ఇదే సందర్భంలో మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాలు గల పార్కులో జిహెచ్ఎంసి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్కులు, ఆటస్థలాలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం వాకింగ్ కోసం వచ్చే స్థానిక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 5వ ఫేస్ లోని ట్రయాంగిల్ పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలని తెలిపారు. 4వ ఫేస్, ఫస్ట్ బస్టాప్ వద్దగల థీమ్ పార్కును, బస్తీ దవాఖాన ముందుగల పెద్ద పార్కును కూడా పరిశీలించి పెండింగ్ పనులు ఏమన్నా ఉంటే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదే సందర్భంగా గత 10ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని నేడు కనీసం వాకర్స్ పార్కుల్లోకి వాకింగ్ కి వెళ్లాలన్న డబ్బులు వసూలు చేయడం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ప్రజలకు ఉపయోగపడతాయని సదుద్దేశంతో ఎన్నో పార్కులను, ఇండోర్ షటిల్ కోర్టులను ఆనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో నిర్మించుకున్నామని, ఇప్పుడు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, అధికారులు ఈఈ శ్రీనివాస్, డిఈ శంకర్, ఏఈ సాయి ప్రసాద్, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, యుబిడి అధికారులు డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం, మేనేజర్ విజయ రాణి, సమత, కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ మానవాభివృద్ధికి ఎంతగానో దోహదపడింది ప్రిన్సిపల్ ఉదయ శ్రీ

- సైన్స్ నమూనాలతో ఆకట్టుకున్న సైన్స్ దినోత్సవం



యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మేడిపల్లి జెడ్పి హైస్కూల్లో ప్రిన్సిపల్ ఉదయశ్రీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం వీక్షకులను ఆకట్టుకునేలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలోనూ ఇళ్ల వద్ద స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ మోడల్స్ ను ప్రదర్శించారు. ఇందులో గ్లోబల్ వార్మింగ్, క్షేత్రగణితం, స్వచ్ఛభారత్, లైఫ్ ప్రాసెసింగ్, జానపద కళలు, రామాయణ భాగాలు, దశావతారాలు ఇలా అనేక మోడల్స్ ను ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు రూపొందించి ఎగ్జిబిషన్ను నిర్వహించారు. రూపొందించిన మోడల్స్ ప్రదర్శనతో పాటు వాటి వివరణను విద్యార్థులు అద్భుతంగా వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడారు. శాస్త్రవేత్తల పరిశోధన ఫలాలు సామాన్యులకు చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తల పరిశోధనల వల్ల ఎన్నో అంశాలు వెలుగులోకి వచ్చాయని తద్వారా సైన్స్ మానవ అభివృద్ధికి ఎంతగానో దోహద పడిందన్నారు. సైన్స్ నమూనా ప్రాజెక్టులు విద్యార్థుల జీవితానికి దోహదపడేలా ఉండాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్తా పాల్గొన్నారు.

## ప్రజల నుండి అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

- అధికారుల పట్ల ఎమ్మెల్యే వైఖరి మారాలి
- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



బాలానగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం చేసిన ఆరోపణలు అవాస్తవమని, అంత దౌర్భాగ్య పరిస్థితి పట్ల లేదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులో పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రజలను చూడగానే ఒక రకమైన అసహనానికి గురవు తున్నాడని, తపన కోపాన్ని అమాయకులైన అధికారులపై అక్కసును వెళ్ళగక్కుతున్నాడని తీవ్రంగా విమర్శించాడు. అధికారులపై ఎమ్మెల్యే ధోరణి ఇలాగే ఉంటే అధికారులు ఎమ్మెల్యేపై తిరగబడడం ఖాయమన్నారు. పొద్దున నుండి రాత్రి వరకు, పండగ పబ్బాలు అనకుండా, ఎప్పుడూ పిలిస్తే అప్పుడు వస్తున్నందుకు అధికారులు ఎమ్మెల్యేకు చులకన అయ్యారని అన్నారు. ఎలా పడితే అలా తిడితే అధికారుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ) తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం గాంధీ భవన్ లో రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడ్డ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కి ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు మరియు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రం వద్ద మెరుగైన వసతుల్ని కల్పించాలి

యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): ఈ ఏడాది జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు యాచారంలో శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఎంపీడీవో నరేందర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు కూర్చోవడానికి గల ఏర్పాట్లతోపాటు సీసీ కెమెరాల అందుబాటు, పారిశుధ్యం, అందుబాటులో ఉన్న ఫర్నిచర్, తరగతి గదుల్లో ఎలక్ట్రిసిటీ నిర్వహణ, మంచినీటి సదుపాయం ఇతర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులన్నీ పకడ్బందీగా ఉండేలా మెరుగైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష వ్యవధి కన్నా ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, ప్రిన్సిపల్, లెక్చరర్ లు ఉన్నారు.

## చేవెళ్లలో ఘనంగా దోపోత్సవం

– దోపోత్సవం తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు



చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): చేవెళ్లలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దోపోత్సవం కన్నుల పండువగా సాగింది. మహా శివరాత్రి సందర్భంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి దోపోత్సవం ఘనంగా నిర్వహించారు. దోపోత్సవం దేవాలయ ప్రాంగణం నుంచి స్వామివారి పుష్కరిణి వరకు ఊరేగింపు కార్యక్రమాన్ని డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా అలివేలు మంగమ్మను సైతం పుష్కరిణి వరకు తీసుకు వచ్చారు. అనంతరం చెంచు వారు ఆటపాటల మధ్య స్వామివారి ఆభరణాలను దోచుకోవడం జరిగింది. దోపోత్సవం తిలకించేందుకు గాను జిల్లా నలుమూలల వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దోపోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ నేతృత్వంలో ఎస్సైలు సంతోష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, గోనె ప్రతాప్ రెడ్డి, ప్రజా పతినిధులు పూజారులు వామన, శ్రీపాద, కన్న పంతులు , వివిధ గ్రామాల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 7 హిల్స్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): చేవెళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవ కార్య క్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం జాతరకు విచ్చేసిన భక్తుల కోసం చేవెళ్ల వాస్తవ్యులు సామ రంగారెడ్డి, కవాడి తిరుపతి రెడ్డి, కనకమామిడి శివ శంకర్ రెడ్డి సెవెన్ హిల్స్ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని అలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న 7 హిల్స్ సభ్యులను అభినందించారు. సెవెన్ హిల్స్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూకన్న గారి జైపాల్ రెడ్డి, ఆగి రెడ్డి, దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, కనకమామిడి శేఖర్ రెడ్డి, సాయి సచిన్, జూకన్న గారి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ప్రారంభం



– వర్చువల్ విధానంలో ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్



చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): చేవెళ్ల కోర్టుల ప్రాంగణంలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టును హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ వర్చువల్ విధానంలో శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసుల సత్వర పరిష్కారానికి అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా 12 వ అదనపు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అదనపు జిల్లా సేషన్స్ కోర్టు స్థాపనతో కేసుల విచారణ వేగంగా జరుగు తుందని తెలిపారు. న్యాయ సేవలను ప్రజలు మరింత చేరువ చేయాలని లక్ష్యంతో అదనపు కోట్లు ఏర్పాటుకు హైకోర్టు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. సామ్ కోషి, శ్రీమతి జస్టిస్ మౌషుమీ భట్టాచార్య, జస్టిస్ టి. వినోద్ కుమార్, శ్రీ జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి, ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి ఎస్. శశిధర్ రెడ్డి, చేవెళ్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి. శ్రీనివాస్ రెడ్డి, గవర్నమెంటు ప్లీడర్ బక్కరెడ్డి యాదిరెడ్డి, పాండు రంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సత్యానందం, జాయింట్ సెక్రెటరీ తాజుద్దీన్, ట్రెజరర్ జనార్ధన్, లైబ్రరీ సెక్రెటరీ గోపాల్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీ ముక్తార్ షరీఫ్, మహిళ రిప్రెజెంటేటివ్ రోజా రెడ్డి, సభ్యులు యాదగిరి గౌడ్, శ్రీధర్, ఈశ్వరయ్య, శివరాజ్ గౌడ్, రవీందర్, గోపాల్, శేఖర్, సుదర్శన్, రమేష్, వెంకటస్వామి, శ్రీనివాస్, తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

– ఏసీపి కేపీవి రాజు, సిఐ లిక్కి కృష్ణంరాజు

– సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై విస్తృత అవగాహన

యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): సైబర్ మోసాల పట్ల, మారకద్రవ్యాల నియంత్రణ, చెడు వ్యసనాల నియంత్రణ పట్ల పోలీసుల గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం తాడిపర్తిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పాల్గొన్న ఏసీపి కేపీవి రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవడం మంచిది కాదన్నారు. దురలవాటు చెడు మార్గం వైపు నడిపించి జీవితంలో అన్నీ కోల్పోయేలా చేస్తుందన్నారు. ప్రధానంగా డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తుందని డ్రగ్స్ కు అలవాటు పడి అర్ధాంతరంగా తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సూచించారు. ఆన్లైన్ మార్కెటింగ్ విధానం మరింతగా విస్తరిస్తూ ఉండడంతో వ్యాపార లావాదేవీల నిమిత్తమై తక్కువ ధరలకే ఎక్కువ మొత్తంలో లాభం పొందవచ్చు అని సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ప్రకటనలని నమ్మి



మోసపోవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ని లేపవద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా బ్యాంకు ఖాతా, ఓటీపీలు, ఆధార్ కార్డుల నెంబర్లు పంపమని మెసేజ్ లు పెడతారని వాటికి తొందరపడి స్పందించవద్దన్నారు. సైబర్ మోసాల మాయలో పడి ఇబ్బందులకు లోను కావద్దని సైబర్ మోసాలు, డ్రగ్స్ నియంత్రణకు పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి పోలీసు సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

– జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎంక్యా నాయక్ గారి కి వినతిపత్రం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి: రంగారెడ్డి జిల్లాలోని నారాయణ, శ్రీ చైతన్య, శ్రీ వశిష్ట, క్షేత్ర, యువ కాలేజ్ వంటి కార్పొరేట్ కళాశాలలు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి టి ఎస్ బి ఐ ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేపడు తున్నాయని. ఎస్ ఎస్ సి పరీక్షలు పూర్తికాకముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల్ని అడ్మిషన్ల కోసం నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి డి ఐ ఈ ఓ ఎంక్యా నాయక్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కె. శ్రావణి, జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వి. శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**శామీర్ పేట్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శామీర్ పేట మండలం విద్యాధికారి (ఎంఈఓ) వసంతకుమారి శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా శామీర్ పేట్ మండలం తూంకుంటలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధి గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ వసంత కుమారి శామీర్ పేట్ మండలంలో గత 36 ఏళ్ళ పాటు ప్రధానోపాధ్యాయురాలుగా, ఎంఈఓగా ఉత్తమ సేవలందించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును అందుకోవడం అభినందనీయం అన్నారు. మిగతా శేష జీవితాన్ని ఆనందంగా, సుఖసంతోషాలతో



గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, ఉమ్మడి శామీర్‌పేట మండలం మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, ఆర్టిఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, ఉమ్మడి మండలం లోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**– పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులుగా నాగరాజు ఎన్నిక**

**కొడంగల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్:**

పంచాయతీ కార్యదర్శుల సంఘం బోంరాస్ పేట్ మండల కమిటీని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నుకోవడం జరిగింది, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా సంపత్ కుమార్ రెడ్డి, మహేశ్వరి, గౌరవ అధ్యక్షులుగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శులుగా సిద్దయ్య, కార్తీక్, కోశాధికారిగా రాజేష్, కన్వీనర్ శివలింగప్ప, నక్షత్ర, గౌరవ సలహాదారులుగా రాజేష్, సువర్ణ, సహాయ కార్యదర్శిగా బసంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోనీ, అండాలు, శోభ, రమేష్,ప్రభాకర్, ఈర్షద్, నరేందర్, నరసింహులు, మల్లేశం, శ్రీనివాస్, యాదయ్య, ప్రమోద్, వీరన్న, చైతన్యలను ఎం పి ఓ రవీందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి,



కన్వీనర్ శివలింగప్పలు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు నూతన మండల కమిటీ కృషి చేస్తుందన్నారు, నూతన కమిటీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు, నూతన కమిటీని ఎంపీడీవో వెంకన్ గౌడ్, ఎంపీ ఓ రవీ లు అభినందించారు,

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం

**– త్వరలో జిల్లా మహాసభలు**

**– యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి):**

రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే –ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రూర్ లోని శ్రీరస్తు బ్యాంకెట్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ



సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గ్రామలలో సందర్శించిన ఎంపిడిఓ ఎంపి కరీం

**పరిగి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**



పరిగి మండలంలో హీర్య నాయక్ తండ, రూప్సింగ్ తండా, ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపి కరీం సందర్శించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, అంటురోగాలు రాకుండా, ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధులను పరిశీలించి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని లేనిచో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా యుపిఎస్ ఇబ్రహీంపూర్ పాఠశాలలో తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ స్తులు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య

**యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**



ఓ వ్యక్తి విషం తాగి ఆత్మహత్య చేసుకొని తనువు చాలించడంతో కుటుంబంలోనూ, గ్రామంలోను విషాదఛాయలు అలుము కున్నాయి. శుక్రవారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు యాచారం ఠాణా పరిధిలోని గాండ్లగూడకు చెందిన కోరే అంజయ్య (55) వృత్తిరీత్యా ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే అంజయ్య మనస్థాపానికి గురై గత నెల ఫిబ్రవరి 27న తన ఇంట్లో పురుగుల (గడ్డి) మందు తాగి వెంటనే కుప్పకూలిపోయాడు. వెంటనే అంజయ్యను తన భార్య నగరంలోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తమై చేర్పించారు. అయితే వైద్య బృందం మెరుగైన చికిత్స కోసం ప్రయత్నించగా ఆరోగ్య పరిస్థితి విషమించి గత నెల 28న శుక్రవారం అంజయ్య తుది శ్వాస విడిచినట్లు డాక్టర్లు నిర్ధారించారని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలిసిన శ్రీనివాస్ గౌడ్




**చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి గారు బాధ్యతలు చేపట్టడానికి హైదరాబాద్‌కు వచ్చిన ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటా



**యాలాల్ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి**

యాలాల గ్రామ నాయకులు చాకలి బాలరాజ్ తండ్రి చాకలి కిష్టయ్య అకాల మరణం చెందారు. శుక్రవారం దశదిన కర్మ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులకు భరోసానందించి ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని చెప్పి వారిలో మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో నాగారం పండుగ కమ్మరి శేఖర్ గొల్ల శ్రీనివాస్ ఉప్పరి యాదప్ప ప్రభాకర్ దుర్ని నర్సింలు తదితరులు నివాళులు అర్పించారు

## అనసూయమ్మ 8 వ వర్ధంతి

మోమిన్ పేట్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి )



శివ పార్వతుల సమానముతో అనసూయమ్మ రామిరెడ్డి కలిసి సమాజానికి కుటుంబానికి మంచి పేరు తెచ్చుకున్న అనసూయమ్మ జ్ఞాపకార్థం వర్ధంతిని ఘనంగా రంగా రంగా వైభవంగా నిర్వహించారు శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధి లోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో అనసూయమ్మ 8వ వర్ధంతిని నిర్వహించారు ఆమె కుటుంబంలో అడుగుపెట్టినప్పటి నుండి కుటుంబ పోషణ చేసుకుంటూ తన పిల్లలను అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసి వారికి విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాన్ని సక్రమించిన మహోన్నతమైన వ్యక్తి అనసూయమ్మ మహోన్నతమైన అమ్మను జ్ఞాపకం చేసుకోవడం సంవత్సరానికి ఒకసారి వర్ధంతిని చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమెకు పూజ నిర్వహించారు పూజ అనంతరము గ్రామంలో నిర్వహించారు ఆమె మనసు శాంతి పడుతుందని తన యొక్క కొడుకులు వెంకట్రెడ్డి భార్య చంద్రకళ కూతుర్లు మమతా రఘుపతి రెడ్డి మనుమడు కార్తీక్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మనుమరాలు హన్సిక రెడ్డి కుమార్తె మమత గోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా రంగా రంగా వైభోగంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బషీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే కృషితో రోడ్లకు మహర్దశ

- సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



బషీరాబాద్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలో పలు గ్రామాల లింకు రోడ్లు, కర్ణాటక సరిహద్దు హైవే రోడ్లకు మహర్దశ ఏర్పడిందని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బషీరాబాద్ టు కరణ్ కోట్ 30 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమైంది అని అక్కడక్కడ గుంతలు ఉండడంతో ప్రస్తుతానికి ఎర్రమటి వేసి గుంతలు పూడ్చడం జరిగిందని అన్నారు. జీవన్గి టు మంతటి రోడ్డు, కర్ణాటక సరిహద్దులు జెట్టూర్ టు జీవన్గి, నవాంద్గి టు అల్ కోడ్, మైల్వార్ టు లక్ష్మీనారాయణపూర్, బషీరాబాద్ టు కొత్లాపూర్, మైల్వార్ టు కంసాన్పల్లి బి ,తండాలలో బీటీ రోడ్లు, పలు రోడ్లను హైవే రోడ్లకు కలపడం జరుగుతుందని పేర్కొన్నారు, చాలా కాలంగా రోడ్ల అభివృద్ధికి ఎదురుచూస్తున్న గ్రామ ప్రజల ఆశలు నెరవేరుతున్నాయని తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి సహసహకారులతోని రోడ్లన్నీ అభివృద్ధి చెందుతాయని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంచి విజన్ తో దూసుకు పోతున్నారని అన్నారు. సుమారు ఒక సంవత్సరంలోని ఇన్ని నిధులు తీసుకువచ్చి రోడ్లు అభివృద్ధి చేస్తున్నారంటే అగనంతా ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి కే దక్కుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నరేష్ రాథోడ్, జగదీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు నిందితులకు జీవిత ఖైదు

- ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ తీర్పు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి):

ధారూర్ మండలం మైలారంలో జరిగిన హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు కోర్ట్ విధించారాన్ని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018 ఏప్రిల్ 22న ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లోని ఏ1,ఏ3,ఏ4 మరియు ఏ6 నిందితులకు జీవిత ఖైదు,ఒక్కొకరికి చొప్పున రూ. 1000 జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలియజేశారు. అట్టి కేసు వివరాలు 2018 ఏప్రిల్ 22న ఉదయం అందజా 09.00 గంటలకు పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) భర్త పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) తన స్వంత గ్రామం మైలారంలో పొలం పనులు చూసుకొని వస్తానని తనకు తెలిసిన హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అనే వ్యక్తిని వెంట తీసుకొని వెళ్ళినాడు. పొలం పనులు చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉదయం 11.30 గంటలకు మైలారం గ్రామానికి చెందిన 7 మంది పాత కక్షలు మరియు రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని వేట కొడవలి,కర్రలతో వెంబడించి దాడి చేయగా పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు)తలకు , మెడకు,చెవికి బలమైన గాయాలతో మృతి చెందాడని పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) ని కొడుతుండగా వినోద్ కుమార్ అక్కడి నుండి పారిపోయి పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు)కు సమాచారం అందించినాడని ఫిర్యాదు చేశారన్నారు. అప్పటి ధారూరు ఎస్‌హెచ్ఓ డి.రాజు, ఏఎస్ఐ కేసు నమోదు చేయగా ఐఓ అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.ఉపేందర్, అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరిష రాఘవేందర్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్ట్ నందు అప్పటి



వికారాబాద్ డిఎస్పి శిరీష రాఘవేందర్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ ,సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నిందితులు ఏ1)మదులపల్లి దాసు, ఏ3)మదులపల్లి ప్రశాంత్ కుమార్ , ఏ4)మదులపల్లి అరుణ్ కుమార్ మరియు ఏ6)మదులపల్లి భాస్కర్ లకు జీవిత ఖైదుఒక్కొకరికి రూ. 1000 జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ పి.సమరసింహా రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డిఎస్పీ శిరీష రాఘవేందర్, ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ ఏఎస్ఐ రాజు, ఇట్టి కేసు బ్రీఫింగ్ ఆఫీసర్లు అప్పటి ధారూరు ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్‌హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా ,జె.శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న పనిచేయడం జరిగింది. ఈ అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అభినందించారు.

## శివపార్వతుల విగ్రహాల దాత రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్

- మంజుల బిక్షపతి యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన గూడూరు గ్రామస్తులు

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన పురాతన శివాలయాన్ని ఇటీవల అందరి సహకారంతో వివిధ రకాల హంగులతో పునర్ నిర్మించడం జరిగింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గూడూరు గ్రామం లోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అదే గ్రామానికి చెందిన దైవ సంకల్పం గల వ్యక్తి,ప్రముఖ వ్యాపారవేత్త రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్,గ్రామస్తుల కోరిక మేరకు అడిగిన వెంటనే కాదనకుండా విలువైన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను బిక్షపతి యాదవ్ శివాలయానికి బహుకరించారు. శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణోత్సవం కూడా గూడూరు గ్రామంలో వైభవంగా జరిగింది. శివపార్వతుల విగ్రహాల దాతగా నిలిచిన రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్,కు రాష్ట్ర హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు కొత్తపేట యాద గౌడ్,గడ్డమీద కృష్ణ గౌడ్,గ్రామస్తులు, మంజుల బిక్షపతి



యాదవ్ కు,ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు శివపార్వతుల విగ్రహాలను తాను శివాలయానికి అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యేలు

మెదక్ (ప్రజాజ్యోతి )



నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డికి ఇటీవల గుండె ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా , పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి స్వయంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి శుక్రవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ మరియు ఇతర నాయకులు ఉన్నారు. ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. అలాగే, త్వరితగతిన కోలుకుని ప్రజాసేవలో మరింత క్రియాశీలంగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# సైన్స్ లేకుంటే ప్రపంచ మనుగడ లేదు

**- సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు**

**- వేదాంత్‌బిమౌర్య**

అల్లాదుర్గం ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)



అల్లాదుర్గం ... సైన్స్ లేకుంటే ప్రపంచ మనుగడలేదని. సైంటీపిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య అన్నారు.ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ సీవీ రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతీ సంవత్సారం జరుపుకోవడం జరుగుతుందని. అయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయనకు 1930 సంవత్సరంలో నోబెల్ పురస్కారం దక్కిందన్నారు. దినదినం భరతదేశం అభివృద్ధి పదంలో నడుస్తున్న క్రమంలో కూడ మూడనమ్మకాల ఉబిలో కుడుకుపోయి మూడనమ్మకాల బారినపడి వారి జీవితాలను మరియు ప్రాణాలను సైతం పోగొట్టుకోవడం ఎంతో బాధాకరమని మూడనమ్మకాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషీ చేస్తు సమ సమాజ నిర్మాణా నికి తోడ్పాటు అందించాలని కోరారు. సైన్స్‌డే ని పురస్కరించుకొని మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తు వాటిపైన మ్యజిక్ ప్రదర్శన చేస్తు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల HM స్రవంతి , ఎస్ఎస్ఎఫ్ నాయకులు తొక నర్సింలు, నక్క శ్రీధర్ , ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య మహామంత్ర హావనము

**- అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహాపూజలు.**

**- అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్.**

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:



అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్బంగా శుక్రవారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, అఖిలేష్ పండిత్ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త,దేవి సూక్త,బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం,మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి,నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది.అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారి మహమంత్ర హావనములో బగలాముఖీ ట్రస్టు సభ్యులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, విగ్రహాదాతలు రమ, తిరుపతి రెడ్డి దంపతులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ట్రస్టు అధికార సభ్యులు సూర్యం కుమార్ గౌడ్ తో పాటు డాక్టర్ సంద్ర సుదర్శన్ దంపతులు, రాజీపేట కిషన్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జర్నలిస్టులో ఉచిత వైద్య శిబిరం

జడ్చర్ల : ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)




జడ్చర్ల పట్టణంలోని ఏగుర్ ప్రైమ్ ఆసుపత్రి లో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన ఆర్తో గైనిక్ పరీక్ష వైద్య శిబిరం విజయవంతమైంది డాక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో జడ్చర్ల నియోజక వర్గంతో పాటు జడ్చర్ల మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులలో మొత్తం 75 మందికి బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు ఉచితంగా చేశారు. కొందరికి బియ్యం డి తక్కువగా ఉండటం పట్ల డాక్టర్ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. బిఎండి తక్కువగా ఉండటం వల్ల ఎముకలు బలహీనంగా మారుతాయని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎముకలు త్వరగా ఇరిగే ప్రమాదం ఉంటుందని తెలిపారు రోజు వాకింగ్ వేమాలు చేయడంతో పాటు కాల్షియం కలిగి ఉండే కూరగాయలతో పాటు ఆకుకూరలు పాలు పండ్లు రాగిజావ అధికంగా తీసుకోవాలని సూచించారు. ఏ గురు హాస్పిటల్ ఆర్తో గైనకాలజీ ఇతరత్రా వైద్య సేవలను వినియోగించు కోవాలని విజ్ఞప్తి. కార్యక్రమంలో ఏగురు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంకిత ఎగురు, డాక్టర్ రచిత ఏగురు, డాక్టర్ నరేందర్ ,డాక్టర్ చంద్రకళ, డాక్టర్ అక్షయ్ కుమార్, వీఆర్వో రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జై వివేకానంద పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**- సైన్స్ డె వేడుకల్లో భాగంగా విద్యార్థుల ప్రదర్శన: ప్రధానోపాధ్యాయులు జనార్దన్**



సిర్గాపూర్ ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జై వివేకానంద పాఠశాలలో శుక్రవారం ఘనంగా సైన్స్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు జనార్దన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కృతమైన సుదినం కాబట్టి దీనినే రామన్ ఎఫెక్ట్ డే అంటారు. దనినే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. విద్యార్థులు తయారు చేసిన సెమినార్లతో పాల్గొని వివిధ సైన్స్ మేళలో విద్యార్థులు అనేక సైన్స్ ప్రయోగాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. అందులో మంచి ప్రదర్శన చేసిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబురాన్ని అంటిన సైన్స్ సంబరాలు



జడ్చర్ల : ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ బాదేపల్లి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన అనేక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జడ్చర్ల మండల పరిధిలోని ఆలూరు ఉన్నత పాఠశాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, సైన్స్ రంగులవల్లి, కాంప్లెక్స్ సాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.వివిధ అంశాలలో సైన్స్ యొక్క ఆవశ్యకతనుతెలుపుతూ నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి కావలసినటు వంటి జ్ఞానాన్ని పెంపొందించడానికి పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించారు,ఆయా విషయాల లో అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమష ముగింపు సమావేశం ఈరోజు మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, సునీల్ కుమార్,భాగ్యమ్మ ,శశిరేఖ, యుగంధర్, ఫెరోజ్, మొక్సూద్ అలీ, యూసుఫ్ శ్రీనివాసులు, స్వర్ణలత, శ్రీదేవి, నస్రీన్, శంకర్ బాబు ఆలూరు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు హైమావతి సుధాకర్ రెడ్డి షరీఫ్ అబ్దుల్ అలీమ్ హరిహరన్ సోమల నాయక్ సంధ్య మంజుల నిర్మల ఉపాధ్యాయులు పాల్గొని వివిధ పోటీల్లో గెలిచినటు వంటి విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతుల ప్రధానోత్సవం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి



ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాధవర్ సంతోష్ అధికారులనీ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ మరియు ఎల్ఆర్ఎస్ తదితరాంశాలపై నిలా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత జిల్లా అధికారులు,అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభమయ్య ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు హాజరయ్యేందుకు పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 33 పరీక్షా కేంద్రాల్లో 13,454 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు అవుతున్నా రని,వీరిలో ఫస్ట్ ఇయర్ 6,477,సెకండ్ ఇయర్ 6977 విద్యార్థులు ఉన్నారని,పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్స్,ఫ్లయింగ్ స్కార్డ్స్,సిట్టింగ్స్ కార్డులను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని అధికారలను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి జిల్లా కలెక్టర్ వివరించారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి28బీ:



వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 08వ తారీఖు వరకు నారాయణపేట,కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ తమ కేసులను సత్వరమే పరిష్కరించుకుని న్యాయం పొందవచ్చుని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# బైబిల్ మిషన్ ప్రార్థన మందిరప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి28:

గద్వాల జిల్లా కేంద్రంలోని సంగాల పార్క్ రింగ్ రోడ్డు దగ్గర 28వ తేదీన బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం గుత్తి శాల పాస్టర్ అద్భుత కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణంమైన బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం ముందుగా ఎమ్మెల్యే పాస్టర్ అద్భుత కుమార్ కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. పాస్టర్ అద్భుత కుమార్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే మాకు ఎంతో ఆత్మీయ మిత్రుడు. గద్వాలలో మొదటగా ఈప్రార్థన మందిరం ఏర్పాటు చేసినప్పుడు వారు ఎంతోగానోసహకరించారుఎమ్మెల్యే ఎన్నోసార్లు గుత్తికి రావడం జరిగింది. వారి కోసం ప్రార్థన చేయడం జరిగింది. గద్వాలలో కూడా గుత్తి ప్రార్థన మందిరం లాగా ఏర్పాటు చేయాలని కోరారు. గద్వాలలో క్రైస్తవ మతం వారికి దేవుని పట్ల భక్తి శ్రద్ధ కల్పించాలని ముఖ్యంగా యువత చెడు మార్గంవైపు వెళ్లకుండా మంచి నడవడిక భక్తి వైపు నడిచే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ, భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడం జరిగింది. గతంలో గ్రామీణ ప్రాంతాలలో దళితులను అంటరాని వారిగా చూసేవారు. ఇప్పుడిప్పుడే క్రైస్తవులలో కూడా మార్పు రావడం జరిగింది. దేవుని పట్ల భక్తి భావంతో జీవిస్తున్నారు. ప్రతి గ్రామంలో చర్చిలకి వెళ్లి ప్రార్థనలు చేయడం జరుగుతుంది. గుత్తి నందు అద్భుత కుమార్ చెప్పే వాక్యాలను ఎంతోమందిలో మార్పు రావడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి శ్రీను,నాయకులు గద్వాల తిమ్మప్ప, ఉరుకుంద, కురుమన్న, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, రంజాత్ ,ప్రవీణ్, మహేష్, విజయ్, పూడూరు చిన్నయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలి.**

నర్వ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి




జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నర్వ మండలం లోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలోని పరిషత్ ఉన్నత పాఠశాల లో సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాలాలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను తెలిపే పటాలను రంగవల్లులల రూపంలో వేసి పాఠశాల ఆవరణను ముస్తాబు చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయటం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఫలితం గురించి విద్యార్థులకు వివరించారు. సర్ సి.వి రామన్ సైన్స్ కు చేసిన సేవలను కొనియాడారు. మూఢ నమ్మకాలను వీడి ప్రతిఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం తో పాటు సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను హెడ్మాస్టర్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ రామకృష్ణ,ఉపాధ్యాయులు మధుసూదన్,మన్యం,రఘు,మల్లేష్,ప్రకాష్,శ్రీశైలం, మురళి ప్రసాద్, విజయలక్ష్మి, రాజు ,విజయకుమార్, సురేష్, స్నేహ, పిడి స్వరూప మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బి సి లో కొనసాగుతున్న సహాయక చర్యలు సహాయక చర్యలు మరింత వేగవంతం

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి




ఎస్ ఎల్ బి సి టర్నల్ లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జేపీ బేస్ క్యాంపు కార్యాలయంలో సహాయక బృందాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టర్నల్ చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని వైద్య సిబ్బంది ఆక్సిజన్ అందుబాటులో ఉంచడం జరిగిందని, సహాయక చర్యలు మరింత వేగవంతం చేసేందుకు ఎస్ఎల్బీసీ టర్నల్ ప్రమాదంలో 12 బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని వాటిలో ఆర్మీ,ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్డి ఆర్ ఎఫ్,సింగరేణి మైంన్స్,రెస్క్యూ ఫైర్ సర్వీసెస్,నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్,హైడ్రా,సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాస్మా కట్టర్స్,రేట్ మైనర్స్ బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేశారని కలెక్టర్ అన్నారు. ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసేలా సహాయక బృందాలు నిరంతరం పనిచేసేలా పక్కా ప్రణాళికతో సహాయక చర్యలకు కావలసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ ప్రమాద ప్రదేశంలోని నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తూ ప్లాస్మా గ్యాస్ కట్టర్ల ద్వారా శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు కలెక్టర్ వివరించారు. సహాయక చర్యలకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుకుంటూ వీలైనంత త్వరగా బెల్టును ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు మురుగును తీసే తీసివేసేందుకు కావలసిన ఎస్కా వేటర్లను సిద్ధం చేసి ప్రత్యేక కెమెరాలు,సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితిలను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.